10 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 190 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## నా తపన అంతా ఆదిలాబాద్ బాగుపడాలని..

*ఆదిలాబాద్ మండలం బింసరీ గ్రామంలో ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్*

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 09:** నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఆదిలాబాద్ అంతా బాగు పడాలని తపనతో పని చేస్తున్నానని, ఆ

## రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

### ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు

### ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు

### సిఎం కార్యాలయం వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్9 వెలుతురు :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన



# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం



- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం
- విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):** తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి



## తెలంగాణకు మల్టీ ఓమిక్స్ ల్యాబ్స్

- ' వీజ్జీ హెల్డింగ్ ఐఎన్ సీ'తో కుదిరిన ఒప్పందం
- పదేండ్లలో రూ.2500 కోట్ల పెట్టుబడులు
- గ్లోబల్ సమ్మిట్ లో సీఎం తో పిట్స్ బర్గ్ వర్సిటీ డీన్ అనంత శేఖర్, సంస్థ కో -ఫౌండర్ కళ్యాణ్ చక్రవర్తి
- తెలంగాణ ఆరోగ్య రంగంలోకి వీజ్జీ కి స్వాగతమన్నా సీఎం రేవంత్ రెడ్డి
- ఐదేండ్లు ముందే ప్రాణాంతరకమైన వ్యాధుల్ని గుర్తించవచ్చు - వీజ్జీ కో- ఫౌండర్ కళ్యాణ్ చక్రవర్తి

## పంచాయితీ ఎన్నికల కోసం స్కూళ్లకు సెలవులు

- పోలింగ్ జరిగే ప్రాంతాల్లో స్కూళ్ల మూత



**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు



## సినీ పరిశ్రమలకు అండదండలు

- అన్ని రకాల సౌకర్యాల కల్పనకు సిద్ధం
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

### మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన

### ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ

### స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9 వెలుతురు:** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి.



అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15



## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
- ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు

## నన్ను కూర్చోబెట్టేది ఎవరు?


- మా వల్లే వందేమాతరానికి న్యాయం
- కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు
- ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్
- లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి



**న్యూఢిల్లీ,డిసెంబర్9 వెలుతురు:** లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందర్భంగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర

## రెవెన్యూ సేవలను మరింత సులభతరం

- రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు
- ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే
- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు
- పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి



**అమరావతి,డిసెంబర్9 వెలుతురు:** రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు.



## ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

- ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత
- పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు
- ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో

**న్యూఢిల్లీ,డిసెంబర్9 వెలుతురు:** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు.

## జపాన్‌లో భారీ భూకంపం..

- రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు,
- భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
- సునామీ హెచ్చరికలు జారీ!



**హెుక్కైడో,డిసెంబర్9 వెలుతురు:** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ

## అమెరికాలో బిజీగా మంత్రి లోకేశ్

- పెట్టుబడుల కోసం పలు సంస్థలతో భేటీ



**అమరావతి,డిసెంబర్9 వెలుతురు:** అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు.

# అమెరికాలో బిజీగా మంత్రి లోకేశ్

ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశ మయ్యారు. అమరావతిలో డిజైన్ / ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌తో సమావేశమై.. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్‌తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జపాన్‌లో భారీ భూకంపం..

చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీకృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహోకులో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు ప్రక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

# నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

ఆగ్రహం వ్యక్తం చేశారు. “నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?” అంటూ వారిపై విరుచుకుపడ్డారు. “ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!” అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది. సోమవారం లోక్‌సభలో ‘వందేమాతరం’ అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన ‘వందేమాతరం’ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

## నా తపన అంతా ఆదిలాబాద్ బాగుపడాలని..

దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారం లో బాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో పాల్గొని బీజేపీ బలపరిచే కార్తీక్ గెలుపు కోసం కత్తెర గుర్తుపై ఓటువేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో తిరుగుతూ బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజలు ఎంతో కాలం ఎదురు చూస్తున్న ఎయిర్పోర్టును తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు,. ముకుంద్ దయాకర్ . జోగు రవి గంగాధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మట్టిలోనే

# గొప్ప చైతన్యం

చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో ‘తెలంగాణ రైజింగ్ 2047‘ డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్ట్రం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది. 2047 నాటికి జాతీయ జిఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమం÷-తరి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్ 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టిందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసికేఇన్ఫా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్యా గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వ్యాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్యుడ్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ-స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది. మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ,యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు. బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు. ప్రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకి హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలి÷యైర్2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**హైదరాబాద్,డిసెంబర్9 వెలుతురు:** భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. ’భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా’ అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తు న్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి,అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ’జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ’ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. ‘ గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు‘ అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్... లోకల్ అట్రాక్షన్ కొండా సురేఖ ఇందిరమ్మ చీర



హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09: తెలంగాణ రైజింగ్... గ్లోబల్ సమ్మిట్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్ గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టిన క్షణం మొదలు... అందరూ ఆత్మీయంగా ఆమెను పలకరించారు. తొలుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో తెలంగాణ తల్లి విగ్రహం లాంఛ్ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతి ఒక్కరూ... సురేఖక్క... ఇందిర్మమ్మ చీర బాగుంది అంటూ కితాబిచ్చారు. అటుతర్వాత మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ విభాగానికి సంబంధించిన ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు. సమ్మిట్ తర్వాత వివిధ స్టాల్స్ ను పరిశీలిస్తున్న సందర్భంలో మంత్రి సురేఖతో... అందరూ సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపించారు. సురేఖమ్మ... ఇందిరమ్మ చీర అదుర్స్ అంటూ చెప్పుకొచ్చారు.

*ఆపద సమయం లో కానీ పెన్షన్ ఇప్పించుట గురించి కానీ మంచి, చెడుకైనా దగ్గర వుండే ప్రజా సేవకుడు కావాలి.. ఇలాంటి సేవకులను గెలిపించుకోవాలి అని బాధ్యత మనందరం చేసుకుందాం, మన పలివెల గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి ధనలక్ష్మి బాలరాజు గౌడ్ గారి ఉంగరం గుర్తు కు ఓటు వేసి గెలిపించుకుందాం.*

మునుగోడు వెలుతురు డిసెంబర్ 09:



## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యానాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

## సినీ పరిశ్రమలకు అండదండలు

హైదరాబాద్,డిసెంబర్9 వెలుతురు: స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

# సాంప్రదాయ వైద్యం పై 2వ డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ సమ్మిట్ కౌంట్‌డౌన్ భారత్ లో ప్రారంభం

హైదరాబాద్ వెలుతురు 09 డిసెంబర్ 2025: ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2వ డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ సమ్మిట్ ఆన్ ట్రెడిషనల్ మెడిసిన్ కోసం కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ సమ్మిట్ డిసెంబర్ 17 - 19, 2025 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగనుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 8, 2025 న న్యూఢిల్లీ నేషనల్ మీడియా సెంటర్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సీసీఆర్‌యూఎమ్ కు చెందిన నేషనల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యునానీ మెడిసిన్ ఫర్ స్కిన్ డిసార్డర్స్ (NRIUMSD), హైదరాబాద్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. సమ్మిట్ థీమ్ ం "సమతుల్యత పునరుద్ధరణ: ఆరోగ్య మరియు సౌఖ్యశాస్త్రం". 100కు పైగా దేశాల నుండి ప్రతినిధులు పాల్గొని, సాంప్రదాయ వైద్య వ్యవస్థలను జాతీయ ఆరోగ్య సేవలలో శాస్త్రీయ ఆధారాలతో సమగ్రపరిచే దిశగా చర్చలు జరపనున్నారు. "అశ్వగంధ: సాంప్రదాయ జ్ఞానం నుండి గ్లోబల్ ప్రభావం వరకు" అనే ప్రత్యేక సెషన్ కూడా నిర్వహించబడుతుంది. అశ్వగంధ ఔషధ మొక్క పై శాస్త్రీయ పరిశోధనలు, నియంత్రణ విధానాలు మరియు అంతర్జాతీయ స్వీకరణపై చర్చ జరుగుతుంది. జామ్‌నగర్‌లోని డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ తో, భారత్ సాంప్రదాయ వైద్య రంగంలో ప్రపంచానికే మార్గదర్శకుడిగా నిలుస్తోంది. ఈ మీడియా సమావేశంలో డా. నజీబుల్ హసన్, డైరెక్టర్ NRIUMSD, ప్రముఖ అధ్యాపకులు ప్రొ. అర్జీనా జబీన్, ప్రొ. కమర్ ఉద్దీన్, డా. రాజారాం మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




# అందుబాటులో గృహ నిర్మాణ విధానం - 2047

- ప్రతి కుటుంబానికి సొంతిల్లు ప్రభుత్వ సంకల్పం
- గృహ నిర్మాణంపై సమగ్ర విధానం రూపకల్పన
- ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో అఫర్డ్ బుల్ హౌసింగ్
- రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వ్యూహాలు
- సమ్మిట్‌లోసరికొత్త ఆలోచనలకు స్వాగతం పలికిన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09: రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్నతమైన ప్రమాణాలతో నివసించేందుకు అనువైన సొంత ఇంటి వసతిని కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండే ధరల్లో ఉండేట్లుగా ఒక సమగ్ర విధాన రూపకల్పనకు తెలంగాణా రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్ చక్కటి వేదిక అని ఆయన పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా మంగళవారం నాడు 'అఫర్డ్ బుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్ - తెలంగాణా మోడల్ 2047' అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి కీలక ఉపన్యాసం చేశారు. పెరుగుతున్న పట్టణీకరణతో




పాటు, విస్తృతమవుతున్న గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశానికి ఆదర్శంగా ఉండేలా ఆర్థికంగా సాధ్యమైన, పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన, సాంకేతికత ఆధారిత అంశాలు ఉండేలా సమగ్రమైన పాలసీని రూపొందిస్తున్నామని వివరించారు. తెలంగాణా సమగ్ర అభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనున్న విధానాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్ గా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో ఇప్పటివరకు అమలైన గృహ కార్యక్రమాల ద్వారా సాధించిన పురోగతిని వివరిస్తూ గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు 42 లక్షల ఇండ్లను నిర్మించగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సుమారు 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రి గారు తెలిపారు. అంతే కాకుండా మధ్య తరగతి కుటుంబాల కోసం హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తదితర సంస్థల ద్వారా సుమారు ఒక లక్ష ఇళ్లు నిర్మించినట్లు వివరించారు. అయినా కూడా రాష్ట్రంలో గృహాల డిమాండ్ మరియు సరఫరా మధ్య భారీ అంతరం ఉందని, ఈ అంతరాన్ని పూడ్చడానికి, వ్యక్తిగత పథకాలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ లక్ష్యానికి మూలస్తంభం లాంటి తెలంగాణ- 2047ను ఆదాయంతో సంబంధం లేకుండా ఒక సమగ్ర గృహ నిర్మాణ విధానాన్ని రూపొందిస్తున్నామని ప్రకటించారు. పట్టణ ప్రాంతాల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సమతుల్యతతో కూడిన "గృహ నిర్మాణ తెలంగాణ నమూనా 2047" వైపు చారిత్రక అడుగు వేస్తున్నాం. ఈ నమూనా తప్పనిసరిగా ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా సమ్మిళితంగా, పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా, సాంకేతికత ఆధారితంగా ఉండాలని తమ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రభుత్వ ప్రవేట్ భాగ్యస్వామ్యంతో ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో పేద మధ్యతరగతి ప్రజల కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్



తరహాలో ఇళ్ల ను నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నాము. తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి వ్యూహాలను రూపొందించామని తెలిపారు. తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంతం (TCUR) మురికివాడల యథాస్థితి పునరాభివృద్ధి ఐటీ కారిడార్లలో అందుబాటు అద్దె గృహ నిర్మాణం, రవాణా కారిడార్ల వెంబడి గృహాల ఏర్పాటు. పరి-అర్బన్ ప్రాంతం (PUR)ప్లాన్డ్ టౌన్‌షిప్‌లు, భారత్ సిటీ వంటి గ్రీన్‌ఫీల్డ్ శాటిలైట్ టౌన్‌లు, పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల గృహ వసతి. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు (RoS)చిన్న/మధ్య తరహా టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లతో అనుసంధానించబడిన అద్దె/కార్మికుల గృహ నిర్మాణం ప్రధాన వ్యూహాలుగా తయారుచేశాం. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రమైన అఫర్డ్ బుల్ హౌజింగ్ పాలసీ ఆవశ్యకత చాలా ఉన్నదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగా రూపొందించనున్న అఫర్డబుల్ హౌసింగ్ పాలసీలో ఇటీవల ప్రకటంచిన క్యూర్, ప్యూర్, రేర్ జోన్లకు అనుగుణంగా అనుసరించాల్సిన విధానాలను నిర్దేశించనున్నామని వెల్లడించారు. ఈ సెమినార్ లో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్ రే, రాంకీ సి ఎం డి నంద కిషోర్, హడ్ కో ఎం డి వి. సురేష్ , credai ప్రెసిడెంట్ జి. రామ్ రెడ్డి, ASBL సీఈఓ అజితే ష్, CBRE ప్రతినిధి ప్రీతం మెహెరా తదితరులు పాల్గొన్నారు.

# సమర్తులను గెలిపిస్తే. గ్రామ అభివృద్ధికి నిధులు తెప్పిస్తా

*ఆదిలాబాద్ మండలం మావల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్*



ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 09: నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఆదిలాబాద్ అంతా బాగు పడాలని తపనతో పని చేస్తున్నానని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారం లో బాగంగా ఆదిలాబాద్ మండలంలోని మావల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో పాల్గొని బీజేపీ బలపరిచే సతీష్ గెలుపు కోసం కత్తెర గుర్తుపై ఓటువేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో తిరుగుతూ బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్యంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజలు ఎంతో కాలం ఎదురు చూస్తున్న




ఎయిర్పోర్టును తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు,. ముకుంద్ రఘుపతి . దయాకర్.ఆకుల ప్రవీణ్. గంగాధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల కోసం స్కూళ్లకు సెలవులు

లభించనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు ఆరు రోజులపాటు సెలవులు రాబోతున్నాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏకంగా ఆరు రోజుల పాటు సెలవులు దొరకనున్నాయి. తొలి విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఆ రెండు రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో రెండు రోజులు కలిసి వచ్చాయి. మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ప్రకటించారు. ఎందుకంటే పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, కార్మికులకు నెలవారి వేతనంతో కూడిన హాలిడే 11వ తేదీన ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ, 26న బాక్సింగ్ డే, 28 ఆదివారం స్కూల్స్ కి సెలవులు రావడంతో విద్యార్థులు ఖుషీ ఖుషీగా ఉన్నట్లు తెలుస్తోంది.


# సంపాదకీయం.. గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్ధంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.




## రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

**- రాజ్యసభ చైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేత**





**న్యూఢిల్లీ, డిసెంబర్9( వెలుతురు):**

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన ఛైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ రేణుకా చౌదరి వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను ఛైర్మన్‌కు సమర్పించనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వివాదంలో తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది.

## సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

**- పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన**

**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):**



నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దురెటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## మంత్రులకు లోకల్ టాస్క్..

**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):**




పార్టీ గుర్తుతో సంబంధం లేని ఎన్నిక. అలా అని పార్టీలకు సంబంధం లేకుండా మాత్రం ఏ ఎన్నికలు ఉండవు. ఏదో ఒక పార్టీ మద్దతుతోనే ఎక్కువమంది అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలుస్తారు. పైగా పంచాయతీ ఎన్నికలు అంటే అధికార పార్టీకి కొంత అడ్వాంటేజ్ ఉండటం కూడా కామన్. అయితే ఈక్వేషన్స్ అన్నీ తమకు అనుకూలంగా ఉన్నా..సర్పంచ్ ఎన్నికలను చాలా సీరియస్గా తీసుకుంది కాంగ్రెస్ పార్టీ.సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేయడమే కాకుండా..నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యేలు, మంత్రులకు బిగ్ టాస్క్ ఇచ్చారట. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిపించుకుని వచ్చేవారికే భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారట. పంచాయతీ పోరులో సరైన పనితీరు ప్రదర్శించకపోతే..ఉన్న పదవులు ఊస్ట్ అయినా దిక్కు లేదని ఇండైరెక్టా వార్నింగ్ ఇచ్చారట. దీంతో సర్పంచ్ ఎన్నికల టాస్క్లో మెరిట్ సాధించేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారటలీడర్లు. సీఎం రేవంత్ రెడ్డి చాలా సీరియస్గా ఉండటంతో నేతలు పూర్తిగా నియోజకవర్గాల్లోనే మకాం వేస్తున్నారట.పంచాయతీ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి నేతలకు స్పష్టం చేశారట. ఈ విషయంలో పీసీసీ చీఫ్తో పాటు క్యాబినెట్ మంత్రులను పిలుచుకొని దిశానిర్దేశం చేశారట. అంతేకాదు పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్వయంగా సీఎం కూడా ఉమ్మడి జిల్లాల పర్యటనలు చేపట్టారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న సందర్భంగా ప్రజా పాలన సంబరాలు అంటూ..జిల్లాల టూర్లు తెస్తూ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.అయితే ముఖ్యమంత్రే సీరియస్ మోడ్ లో పనిచేస్తుండటంతో పాటు..అందరికీ స్పెషల్ టాస్కు అప్పగించడంతో నేతలు కూడా ఫుల్ కాన్సన్ట్రేట్ చేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జు పూర్తిగా నియోజకవర్గాల్లోనే మకాం వేశారు. త్వరలో క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో ఈ ఎన్నికలను తమకు అడ్వాంటేజ్గా మార్చుకోవాలని చూస్తున్నారట. మంత్రులుగా ఉన్నవారు తమ పదవులను కంటిన్యూ చేసుకోవడానికి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట.మంత్రి పదవులపై కన్నేసిన ఎమ్మెల్యేలు కూడా పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం సీరియస్ గా పనిచేస్తున్నారట. సర్పంచ్ ఎన్నికలు పార్టీ సింబల్తో సంబంధం లేకపోయినా..ఏ పార్టీ నేతలు బరిలో ఉన్నారనేది స్పష్టంగా తెలిసిపోతుంది. పైగా కాంగ్రెస్ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు అంటూ..ఎక్కడికక్కడ మండలాల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. ఇంటలిజెన్స్ ద్వారా ఏ నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన వారు గెలిచారనే ప్రభుత్వానికి నివేదిక అందుతుంది. ఇవన్నీ తమ పనితీరును స్పష్టం చేస్తాయనే..హస్తం లీడర్లు పంచాయతీ పోరును చాలా సీరియస్‌గా తీసుకున్నారని అంటున్నారు.పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇంత సీరియస్ గా తీసుకోవడానికి కారణం లేకపోలేదనే చెబుతున్నారు. వచ్చే జనరల్ ఎలక్షన్స్ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే గ్రామాల్లో పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉండాలని భావిస్తున్నారట. అంతేకాదు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే ఊర్లల్లో ఉండే నేతలే అంత్యంత కీలకం.గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఉంటే గెలుపు ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట సీఎం. అందుకే సర్పంచ్ ఎలక్షన్ను ముఖ్యమంత్రితో సహా హస్తం లీడర్లు అందరూ సీరియస్గా తీసుకున్నారట. పంచాయతీ ఎన్నికల ఫర్మామెన్స్తో ఎవరు సత్తా చాటుతారో.? క్యాబినెట్ బెర్త్ కోసం ఎదురు చూస్తున్న నేతలకు పంచాయతీ గెలుపు ఎంతవరకు కలిసి వస్తుందో.? చూడాలి మరి.

## ఆ రోజు ఏం జరిగింది...

**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):**




అధికారంలో ఉన్న నాయకులు కబ్జాలను బెదిరింపులను తమకు ఆస్తిగా భావిస్తున్నారు ప్రజలు ఇచ్చిన పేటెంట్ రైట్ అని చెప్పుకుంటున్నారు. అధికారం అండ చూసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు నేతల పుత్ర రత్నాలు కూడా అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. బెదిరింపులు, దౌర్జన్యాల గురించి ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.తెలంగాణలో రెవెన్యూ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి నిత్యం వివాదాల్లో ఉంటున్నారు. ఆ మధ్య సింగపూర్ ప్రాంతం నుంచి నిషేధిత వస్తువులను దిగుమతి చేసుకున్నారని ఆరోపణలు వినిపించాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేయడంతో అప్పట్లో కలకలం నెలకొంది. ఇప్పటికి ఈ కేసు కు సంబంధించి విచారణ కొనసాగుతూనే ఉంది. కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారుల పిలుపుమేరకు మంత్రి కుమారుడు విచారణకు ఒకసారి హాజరయ్యారు..ఇప్పుడు ఓ భూమి వాదంలో మంత్రి కుమారుడు హర్షారెడ్డి చిక్కుకున్నారు.. గులాబీ పార్టీకి సంబంధించిన అనుకూల మీడియా ఈ విషయాన్ని తెరపైకి తీసుకువచ్చింది. సంచలన ఆధారాలతో ప్రభుత్వానికి దిమ్మ తిరిగే విధంగా వార్తలను ప్రసారం చేసింది.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడెక్కడ దొరుకుతారా అని చూస్తున్న గులాబీ మీడియా.. సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యవహారాలను బయటపెడుతోంది. తాజాగా పొంగులేటి కుమారుడు హర్షా రెడ్డి సాగించిన వ్యవహారాన్ని కూడా గులాబీ అనుకూల మీడియా బయటపెట్టింది.వాస్తవానికి ఈ వ్యవహారాన్ని రాజకీయ ఆరోపణగా చాలామంది చూశారు. రాజకీయ దురుద్దేశంతోనే గులాబీ పార్టీ మీడియా ఈ వార్తలను ప్రసారం చేస్తుందని చాలామంది అనుకున్నారు. కానీ స్వయంగా మంత్రి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేయడంతో గులాబీ పార్టీ మీడియా చేసినవి ఆరోపణలు కావు.. నిజాలని తేలింది.300 కోట్ల భూమిని కబ్జా చేయడానికి మంత్రి కుమారుడు జెసిబి లతో దాడి చేయించాడని గులాబీ పార్టీ అనుకూల మీడియా ఆరోపించింది.. గండిపేట పరిధిలోని వట్టి నాగులపల్లి లో భూకబ్జాకు మంత్రి కుమారుడు ప్రయత్నించాడని.. 70 మందికి పైగా బౌన్సర్లతో భూమి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారని.. అడ్డుకున్న భూమి యజమానిపై దాడి చేశారని.. ఏడు సెక్షన్ల కింద గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారని.. పల్లవి షా అనే మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారని గులాబీ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ భూమిలో ఉన్న గోశాలను సైతం ధ్వంసం చేశారని పల్లవి తన ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిసింది.గచ్చిబౌలి పోలీసులు రాఘవ కన్స్ట్రక్షన్, మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు గులాబీ మీడియాలో వార్తలు వచ్చాయి. నవంబర్ 30న అర్ధరాత్రి పూట ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. అయితే దీనిపై మొదట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్జనభర్జనపడ్డారు. చివరికి ఈ వ్యవహారంపై మంత్రి ఓపెన్ అయ్యారు.. తన కొడుకు మీద కేసు నమోదు అయినట్టు ప్రకటించారు. ప్రజా పరిపాలనలో పారదర్శకత అధికంగా ఉంటుందని.. తన కుమారుడిపై కేసు నమోదైన విషయాన్ని తాను దాచిపెట్టడం లేదని.. అక్రమాలకు పాల్పడితే ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దీంతో మంత్రి మాట్లాడిన మాటలను గులాబీ పార్టీ అనుకూల మీడియా మరో విధంగా ప్రచారం చేస్తోంది. మరి దీనికి కాంగ్రెస్ పార్టీ అనుకూల మీడియా ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

## నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి పట్టివేత.

- 1.2 కేజీల గంజాయి స్వాధీనం.



**బషీర్ బాగ్ వెలుతురు 9 డిసెంబర్ :**
నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని మల్లేపల్లి ఆఫీస్ నగర్ ప్రాంతాల్లో ఎస్టిఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి తమ బృందంతో కలిసి నిర్వహించిన దాడిలో 1.2 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఈ కేసులో హార్టికల్ సుమిత్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.ఈ కేసులో ఉపాధ్యాయ బిజు, చందా, అజయ్, నిరంజన్,సోహల్ అనే వ్యక్తులు కూడా ఉన్నట్లు ఎస్టిఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు.నిందితున్ని గంజాయిని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఆయన అన్నారు.

## ఈ నెల 11న జరిగే మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలి.

- బీసీ ఓటర్లకు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ విజ్ఞప్తి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:**
ఈనెల 11న జరిగే మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకొని బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ బీసీ ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలిచ్చి మోసం చేశాయని. గ్రామాలలో ఐదు శాతం లేని వారు కూడా సర్పంచులుగా ఎన్నికైతున్నారని బీసీలంతా ఐక్యమత్యంగా ఉండి బీసీల ఓట్లు బీసీలు వేసుకొని ఆత్మగౌరవంతో సర్పంచ్లు కావాలన్నారు.బీరు,బిర్యానికో ఐదు వందల రూపాయల నోటుకో ఆశపడవద్దని కోరారు.ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు కూడా జనరల్ స్థానాల్లో బరిలో నిలిచిన బీసీలకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.

## ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 76వ పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:**
మంగళవారం రోజున ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 76వ జన్మదిన సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, మహేష్, జాకీ, జైస్వాల్, కొండయ్య, శేఖర్, అఖిల్, జగదీష్, అఫ్జల్, ఇర్ఫాన్ జాబరి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన హర్ష వర్ధన్..



**కూకట్ పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
బి ఎన్ ఎన్సీసీ, 10/2 కంపెనీ, వివేకానంద డిగ్రీ కాలేజీకి చెందిన హర్ష వర్ధన్ నవంబర్ 2 నుండి డిసెంబర్ 5 వరకు నిర్వహించిన బీఎంసీ (బేసిక్ మౌంటెనీరింగ్ కోర్స్) ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ శిబిరం సిక్కింలోని ఇండియన్ హిమాలయన్ సెంటర్ ఫర్ అడ్వెంచర్, ఈ సి ఓ టూరిజం (ఐ హెచ్ సి ఏ ఈ ) లో జరిగింది. ఈ కోర్స్‌లో భాగంగా హర్ష వర్ధన్ పర్వతారోహణలో అవసరమైన అనేక సాంకేతికతలను నేర్చుకున్నారు. ముఖ్యంగా ట్రెక్కింగ్, జుమరింగ్, రాపెల్లింగ్, డిసెండింగ్, స్నో వాక్, ఐస్ ఆక్స్ వినియోగం, ఐస్ వాల్ వాక్, రోప్ ఫిక్సింగ్ వంటి పద్ధతులపై ప్రత్యేక శిక్షణ పొందారు. అదేవిధంగా అత్యంత కీలకమైన సెల్ఫ్ – అరెస్ట్ టెక్నిక్యూస్ నేర్చుకొని ప్రాక్టికల్‌గా అభ్యాసం చేశారు. శిక్షణ సమయంలో 5200 మీటర్ల ఎత్తును విజయవంతంగా అధిరోహించడం ఆయన కోర్సులో విశిష్ట ఘట్టంగా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని, పర్వతారోహణ రంగంలో ముందుకు సాగాలని హర్ష వర్ధన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలని కొనియాడారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షుతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, షౌకత్ ఆలీ మున్నా, పోశెట్టి గౌడ్, బిక్షపతి, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, మహేష్, రవీందర్ వెంకట్, నరసింహ, రాజ్యలక్ష్మి, సౌందర్య, మధులత, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకులు ఆత్మ హత్యలు చేసుకోకండి కలిసి పోరాడి మన హక్కులను సాధించుకుందాం

- ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్
డా. అవ్వారు వేణు కుమార్



హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:
ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ డా. అవ్వారు వేణు కుమార్ మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు 23% ఉన్న రిజర్వేషన్లను, రేవంత్ సర్కార్ 17.7 శాతానికి తగ్గించి బీసీలను నయవంచన చేశారు అని అన్నారు ఝ"బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ బీజేపీ రెండు వేర్వేరు ముఖాలు చూపిస్తోంది." శాసనసభలో బిల్లుకు మద్దతు ఇస్తూ, బయట ముస్లిం కోణాన్ని సాకు చూపించడం ద్వంద్వ వైఖరి అని ఆయన విమర్శించారు. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలను ఓబీసీ జాబితాలో చేర్చిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటప్పుడు ఇప్పుడు ముస్లిం కారణాన్ని చెప్పడం బేస్‌లెస్ వ్యాఖ్య అని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీకి:
8 మంది ఎంపీలు
8 మంది ఎమ్మెల్యేలు

ఉన్న నేపథ్యంలో, బీసీ బిల్లుపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశంలో మోదీ గారి దృష్టికి తీసుకువెళ్లి, లోక్‌సభలో చర్చ పెట్టి, పార్లమెంట్ ఆమోదం వెంటనే తీసుకోవాలని ఆయన కోరారు. "ఇలా చేస్తే బీసీల గౌరవం, నమ్మకం, ఆశీస్సులు ఆదరణ బిజెపికి దొరుకుతుందని అన్నారు. భారతదేశంలో తమిళనాడు రాష్ట్రం తెలంగాణ బీసీలకు మోడల్ రాష్ట్రమని, అక్కడ ప్రజలు రిజర్వేషన్లను 33 సంవత్సరాలుగా 69% రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. అందులో బీసీలు 50 % రిజర్వేషన్లు తీసుకొని అన్ని రంగాలలో ముందుకు పోయారు. భారతదేశంలో 2 స్థానంలో అతిపెద్ద జిడిపి కలిగి ఉన్నది.బీసీల ను ఏకతాటిపైకి తెచ్చి బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించుకునే వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. చివరిగా సాయి ఈశ్వరాచారి మరణంపై స్పందిస్తూ: "ఆత్మహత్యలు కాదు – ఉద్యమం కావాలి. ప్రాణాలు ముద్దు. హక్కులు పోరాటంతోనే వస్తాయి." అని బీసీ యువతకు పిలుపునిచ్చారు.

# పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్ డెస్టినేషన్...

- సీఎం రేవంత్ రెడ్డి కృషి భవిష్యత్ తరాలకు భరోసా..
- టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు గల నాయకత్వంలో తెలంగాణ తన సాహసోపేతమైన, భవిష్యత్ దృక్పథాన్ని జీవం పోస్తోందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీర్‌ఖాన్‌పేట్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ లతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ, తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించే లక్ష్యంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అత్యుత్తమ స్థాయిలో ఏర్పాట్లు చేసారన్నారు. 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి ధైర్య మైన మౌలిక సదుపాయాల విస్తరణ, స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో తెలంగాణ కొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజులకు కలిపి 5,39,495 లక్షల కోట్లు పెట్టుబడులు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులు, రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ పెట్టుబడులు దోహదం చేస్తాయి అన్నారు. పాలనా విధానాల్లో స్పష్టత, అభివృద్ధి ప్రణాళికలో వేగం, భవిష్యత్తు విషయంలో ఆశావాహ దృక్పథంతో తెలంగాణ పరుగులు తీస్తుందని చెప్పడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఎకానమీ 185 బిలియన్ డాలర్లుగా ఉంది. రాబోయే 22 ఏళ్లలో ఈ ఎకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే తమ లక్ష్యం అన్నారు. ఉద్యోగిత, ఉపాధికల్పన, ఆర్థికాభివృద్ధి సాధనే రేవంత్ పాలనా ప్రధాన లక్ష్యంగా సాగుతుంది అన్నారు. తెలంగాణ విజన్ విశ్వవ్యాప్తంగా విస్తరింపచేసి పెట్టుబడులను, పరిశ్రమలను ఆహ్వానించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బలోపేతం చేసే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సబ్బండ వర్గాలు బలమైన ఆశయాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 'ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రగతికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తూ తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలతో ' తెలంగాణ రైజింగ్ 2047 ' లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

# డిసెంబర్ 9..తెలంగాణ చరిత్రలో ఒక అపూర్వమైన రోజు...

- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..



**కూకట్ పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
డిసెంబర్ 9 తెలంగాణ చరిత్రలో ఒక అపూర్వమైన రోజు అని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో డిసెంబర్ 9 'విజయ్ దివాస్' సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పడ్డ తొలి అడుగు విజయాన్ని సూచిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలతో ఆమె కలిసి రిక్షా పుల్లర్స్ కాలనీ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పింక్ బెలూన్లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తోటి అమరణ నిరాహార దీక్ష ప్రారంభించినా తరువాత ప్రతిస్పందనగా, అమరుల త్యాగాలు, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, "తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుంది" అని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. డిసెంబర్ 9 మనకు నేర్పిన గొప్ప పాఠం "ప్రజలు ఏకమైతే చరిత్రలు మారుతాయి. హక్కుల కోసం నిలబడ్డప్పుడు ప్రభుత్వాలు తల వంచుతాయి" అని కార్పొరేటర్ అన్నారు. మన ఉద్యమానికి వచ్చిన ఫలితాన్ని గౌరవిస్తూ, మన తెలంగాణను అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, జగదీష్ గౌడ్, వేముల ఆంజనేయులు, ప్రవీణ్, యశ్వంత్, కృష్ణారావు, సత్యనారాయణ, విక్రమ్, మోహన్ రావు, యాదగిరి, వాసు, రామచందర్, రామ్మూర్తి, అనిల్, శ్రీనివాస్ ,శంకర్, లక్ష్మణ్, రవి, బాబు, కొండలరావు, రాజు, రాజశేఖర్, శ్రీను, జై, రమేష్ రావు,హరి, కిరణ్, నాగేష్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, కె.వి. రావు, యూసుఫ్, కుమార్ యాదవ్, ఆనంద్, హరీష్, నవీన్, శ్రీరామ్, మోహన్ చారి,అనిల్, సురేష్, సంతోష్, హరి, వెంకటేశ్వరరావు, సాయి, నరేష్, అప్పు, బాబు, వినోద్, మాధవి రెడ్డి, శైలజ, రాధిక, అనిత, అనురాధ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు

- సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు
- వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ

**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. ÷ాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు.2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని సిఎం ప్రకటించారు.

## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

- ఇంద్రకీలాద్రిని సందర్శించిన హోంమంత్రి


**విజయవాడ,డిసెంబర్9( వెలుతురు):**
విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లను దేవస్థానం ఉన్నతాదికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. డిసెంబర్ 11వ తేదీన భవానీ భక్తుల దీక్ష విరమణ ప్రారంభమవు తుందన్నారు. ఇవి 15వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. ఏడాది దాదాపు 6 లక్షల మందికి పైగా భవానీలు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు.

ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ 9 కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షిణ అనంతరం భవానీలు దుర్గమ్మ వారిని దర్శించుకుంటారని చెప్పారు. భవానీల రాక సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై వీఐపీ, వీవీఐపీ దర్శనాలు రద్దు చేసినట్లు వెల్లడించారు.



# ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలి

**- ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు బోయిని నాగరాజు**




**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి వెలుతురు డిసెంబర్ 9:** గ్రామంలో మంగళవారం రోజున ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు బోయిని నాగరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఓటర్లుఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వెయ్యాలి. ప్రజల్లో ఓటు హక్కుప్రాముఖ్యతపై అవగాహన ఉండాలని తెలియజేశారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే బాధ్యతాయుతమైన నాయకత్వం చాలా అవసరం అని మంచి సర్పంచి, వార్డు సభ్యులను ఎన్నుకోవాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సరైనవిధంగా వినియోగించుకోవాలి మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో కొందరు మద్యం. డబ్బు. బహుమతులు వంటి ప్రలోభాలతో ప్రజల ఓట్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తారు. కానీ మన జీవితాలలో శాశ్వత మార్పు రావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కును అమ్ముకోకుండా. నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు మన బాధ్యత కూడా అని ఓటర్లకు విలువైన సూచనలు అందించారు. ఎన్నికల పారదర్శకత ప్రజాస్వామ్యంలో ప్రజల పాత్ర గురించి గ్రామస్తులలో స్పష్టమైన సందేశం చేరింది గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.




*నెమరగోముల గ్రామ ప్రజలకు నా యొక్క నమస్కారం*
*నేను 9వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను దయచేసి అందరూ నా మీద దయ తలచి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని చేతులు జోడిచ్చి ప్రార్థిస్తున్నాను*
*కోరిమిల్ల కృష్ణ రెడ్డి*
*9వ వార్డు అభ్యర్థి*
*సేవే నా లక్ష్యం మన వార్డు అభివృద్ధి నా ధ్యేయం*

## కాంగ్రెస్ నేత కొత్త బుచ్చయ్య కుటుంబానికి ఆర్థికసాయం



**గుర్రాల దండి వెలుతురు డిసెంబర్ 09:** గుర్రాల దండిలో కాంగ్రెస్ గ్రామ పెద్ద కొత్త బుచ్చయ్య మరణంతో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మూడవత్ వాణి వీరునాయక్, బానోత్ కవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ వంగూరు శ్రీనివాస్ బుచ్చాలు పాల్గొని కుటుంబానికి మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో కొత్త స్వామి, కొత్త యాదయ్య, గోపగాని తండా బాలు నాయక్, గోపీనాయక్ సహా గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పోటీలో నాగెల్లి రమేష్ ఎంట్రీతో గుండాల రాజకీయాల్లో కలకలం

**- రేపటి నుండి గుండాలలో రాజకీయ వేడి**

**- పార్టీ కోసం ఎవరూ లేకపోతే.. నేను ఉన్నాను!"-నాగెల్లి రమేష్**

**- సర్పంచ్ కుర్చీ కోసం కాదు గుండాల అభివృద్ధి కోసం బరిలోకి-యువ నాయకుడు**



**గుండాల, డిసెంబర్ 09 (వెలుతురు):** గుండాల గ్రామ రాజకీయాలలో పెద్దల జాగ్రత్తలు – యువకుల దూకుడు అని చెప్పుకునే తరహాలో మార్పు కనిపిస్తోంది. స్థానిక సర్పంచ్ పదవిలో పార్టీ నాయకులు ఎవరు ముందుకు రాకపోవడంతో, బీఆర్ఎస్ జెండాను స్వయంగా ఎత్తుకున్న యువ నాయకుడు నాగెల్లి రమేష్ రంగంలోకి దూసుకొచ్చాడు."పార్టీ కోసం డీ అంటే డీ!" అంటూ గుండాల బీఆర్ఎస్ యువకుల టీంకు జోష్ పెంచిన రమేష్, ప్రచారానికి సిద్ధమవుతుండగా, గ్రామంలో రాజకీయం ఉరకలు వేస్తోంది.యువ శక్తి ఒక్కటైతే తామ్ గెలుపే లక్ష్యం అంటూ యువజనం ఇప్పటికే ఓటర్లను పలకరిస్తోంది.పెద్దలు మౌనం%ా% యువతే ముందుకు రమేష్ ఎంట్రీతో బీఆర్ఎస్ శిబిరంలో ఉత్సాహం రేపటి నుంచి గుండాల ప్రచారం వేడి గరిష్టం"యువతకు అవకాశం గుండాలకు అభివృద్ధి" అన్న నినాదాలతో గ్రామంలో కొత్త రాజకీయ అలజడి రేపుతున్న బీఆర్ఎస్.

# ఒక్క అవకాశం ఇవ్వండి

## - వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి కౌవులే యాదగిరి



**వెంకటాపూర్ వెలుతురు డిసెంబర్ 09:** నన్ను వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే మన గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కౌవులే యాదగిరి అన్నారు. నేను చిన్న కుటుంబం నుండి వచ్చిన వాడినని గత మూడు సంవత్సరాల నుండి నేను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని మా గ్రామ ప్రజలకు చెప్తూ వస్తున్నానని, అదేవిధంగా కొంత మందికి నావంతు సహాయ సహకారాలను అందించానని, గ్రామ సమస్యలపైన ఫోకస్ పెడుతూ గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకున్నానని, నాపై నమ్మకం ఉంచి గ్రామ ప్రజలు నాగుర్తు బ్యాలెట్ పేపర్లో 2వ నెంబర్ కలిగిన కత్తెర గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించగలరని పత్రికాముఖంగా ప్రార్థిస్తున్నాను. నేను గెలిచిన వెంటనే బైపాస్ రోడ్ నుండి మన గ్రామం వరకు ఉన్నటువంటి కంకర రోడ్డును బాగుచేయిస్తానని, అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మహిళామూత్ర లందరికి నాదగ్గర ఉన్నటువంటి ఆటోను



ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్ మాదిరిగా ఉపయోగిస్తానని మాట ఇస్తున్నాను. గ్రామంలో ఎటువంటి సమస్యనైనా నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తానని తెలియపరుస్తున్నాను. ఈసారి మన గ్రామంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీ యొక్క ఓటును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని కోరుచున్నాను. ముఖ్యంగా యువత తప్పుతోవలో నడవకుండా ఆలోచించి మంచి చేసే నాయకునికి మీ ఓటువేసి ఎన్నుకోవాలని వెంకటాపూర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇట్టి ప్రచార కార్యక్రమంలో తన ప్యానల్ సభ్యులు దుర్గంబోయిని పోచయ్య, దుర్గం బోయిని సుజాత, బోయిని పోచయ్య, కుదై గారి సలీంలను కూడా వార్డు సభ్యులుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, ఇట్టి కార్యక్రమంలో అంబదాస్,మహేష్, ఖదీర్, శేఖర్, శివకుమార్, రాజు, నరేష్, బి. యాదగిరి మరియు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# సాయి నాధుని 19వ వార్షిక ఉత్సవాలు



**గుండాల వెలుతురు డిసెంబర్ 9:** గుండాల గ్రామంలోని శ్రీ సాయి నాధుని ఆలయంలో 19వ వార్షిక ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు, హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు అభిషేకం,అర్చన, మంటపారాధన నిర్వహించబడు తుంది. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు రుద్రాభిషేకం, హెూమ కార్యక్రమం చేపడతామని కమిటీ సభ్యులు తెలిపారు డిసెంబర్ 18వ తేదీ గురువారం ఉదయం 5.30 నిమిషాలకు అభిషేకం, అర్చన,హెూమం, మధ్యాహ్నం 1 గంటకు పూర్ణాహుతి,ఆశీర్వచనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం భక్తులకు విశేష అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాధుని అనుగ్రహం పొందాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం"దాతల సహకారంతో నిర్వహించబడుతుందని, "దాతలు ముందుగా తమ సహకారం తెలపవలసిందిగా కోరారు.

# తాడూరి కృష్ణ గారి ఆశయాలు సాధిస్తాం



**భువనగిరి వెలుతురు డిసెంబర్ 9:** మంగళవారం రోజున భువనగిరి పట్టణం లోని స్థానిక ఏరియా ఆసుపత్రి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి కృష్ణ గారి 5 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తాంగేళ్లపల్లి రవి కుమార్ బర్రె జహంగీర్ తాడూరి నర్సింహా తాడూరి సాయి పడిగేలా ప్రదీప్ మజర్ అజార్ అత్తర్ వెంకట్ రమణ రాములు అభిద్ అలీ తదితరులు పాల్గున్నారు

# మరికొండ గణేష్ అభినందిస్తున్న ప్రిన్సిపల్ మధిర మల్లేశం..

**- జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక..**

**- అభినందించిన శ్రీ వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం..**




**భువనగిరి వెలుతురు డిసెంబర్ 9 :** జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో %ఖ% అండర్ 17 1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చుపై అభ్యర్థులకు అవగాహన సదస్సు



**గుండాల వెలుతురు డిసెంబర్ 9:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నియమాలు, లెక్కలు, చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించేందుకు గుండాల మండల కేంద్రంలోని శ్రీ వాసవి గార్డెన్‌లో బుధవారం సదస్సు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. సర్పంచ్, వార్డు మెంబర్ పదవులకు పోటీ చేయనున్న అభ్యర్థులు తప్పనిసరిగా సమయానికి హాజరై మార్గదర్శకాలను తెలుసుకోవాలని కోరారు. అభ్యర్థుల ప్రచార ఖర్చులు, లెక్కలు సమర్పణ,కోడ్ ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యల వివరాలు సదస్సులో ప్రత్యేకంగా వివరించబడనున్నాయి.

## బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**బస్వాపూర్ వెలుతురు డిసెంబర్ 9 :** బస్వాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి చిక్కుల వెంకటేష్ సీరియల్ నెంబర్ 3బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



## సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి యాదవ్

**న్యూఢిల్లీ,డిసెంబర్9( వెలుతురు):** రాజ్యసభ సభ్యుడుఎం. అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీని కలిసి ఆమెకు 79వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమతి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మరియు శు భాభినందనలను తెలియజేశారు. జాతీయ రాజకీయాల్లో సోనియా గాంధీ దీర్ఘకాలిక సేవలు, నాయకత్వం, ప్రజాసేవ పట్ల సోనియా గాంధీ నిబద్ధతకు గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో అనిల్ కుమార్ యాదవ్ సోనియా గాంధీ ఆశీర్వాదాలు కూడా పొందారు. దేశవ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే ఆమె మార్గనిర్దేశక పాత్రను ఆయన ప్రశంసించారు.

# కాచారం గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొండం ఉపేందర్ రెడ్డిని బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ

**యాదగిరిగుట్ట వెలుతురు డిసెంబర్ 9 :** మంగళవారం రోజున యాదగిరిగుట్ట మండలం, కాచారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కొండం ఉపేందర్ రెడ్డి ని, వార్డు అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





## విజయ్ దివస్ సందర్భంగా అనాధలకు పండ్లు పంపిణి

**భువనగిరి వెలుతురు డిసెంబర్ 9 :** మంగళవారం విజయ్ దివస్ సందర్భంగా అనాధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు కార్యక్రమం లో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కొల్లూరు గ్రామ సర్పంచ్ మాధవి గెలిపించండి



**ఆలేరు వెలుతురు డిసెంబర్ 9 :** మంగళవారం రోజున ఆలేరు మండలం, కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గంగరాజు మాధవి – రామకృష్ణ తో పాటు వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పాల్గొనారు..

## ప్రజలకు సేవ చేయటం కోసమే ముందుకు వచ్చా, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలపై పూర్తి విశ్వాసం ఉంది.

**- ఉకోండి సర్పంచ్ అభ్యర్థి మాదగోని రేణుక రిసికేష్ గౌడ్**



**మునుగోడు డిసెంబర్ 09 వెలుతురు:**

అన్ని వర్గాల పేద ప్రజలకు సేవ చేసే అందుకే ముందుకొచ్చానని ఉకోండి సర్పంచ్ అభ్యర్థి మాదగోని రేణుక రేషకేసి గౌడ్ నన్ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేపట్టి మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా. ప్రజలందరూ నా వైపే ఉన్నారని పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. రాజకీయాలు చేసేందుకు రాలేదని. ప్రజలకు ఏ ఆపద వచ్చాను నేను ముందుండి సేవ చేయాలనే ఆశతోనే ముందుకు వచ్చానని అన్నారు. పేద ప్రజలకు సేవ చేయడంలో ఉన్న తృప్తి దేనిలో ఉండదన్నారు.గ్రామంలో ఉన్న ప్రజలు యువకులు నన్ను గెలిపించి,గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు..

## బ్రాహ్మరథం పడుతున్న ప్రజలు 7 వ వార్డ్ అభ్యర్థి దుబ్బ రవి కుమార్ మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి డిసెంబర్ 09 వెలుతురు:**

నార్కట్పల్లి మండలంలోని 7 వ వార్డ్ అభ్యర్థి మద్దత్తు గా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ప్రజలు అధికంగా పాల్గొన్నారు. దుబ్బ రవి కుమార్ కి నీరజము పలికారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అభ్యర్థి దుడిమెట్ల సత్తయ్య మరియు వార్డు అభ్యర్థి దుబ్బ రవికుమార్, లింగాల ముత్తయ్య, చాపల నరేష్, బొబ్బిలి దేవేందర్, ముంత నాగరాజు, బొజ్జ సిద్దు కార్యకర్తలు,యువకులు పాల్గొని ర్యాలీ విజవంతం చేశారు. అలాగే యువత కు ఉద్యోగ అవకాశాలు వచ్చే విదంగా చేపిస్తాను అన్నారుద

## గ్రామాలలో ఎరులై పారుతున్న మద్యం, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసే అవకాశం.?

**మునుగోడు డిసెంబర్ 09 వెలుతురు:**

పంచాయతీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండగా అభ్యర్థులు ట్రెండ్ మార్చారు. ప్రచారం కన్నా ప్రలోభాలపైనే దృష్టి పెడుతున్నారు. ఇప్పటి వరకు ఇంటింటా, సామాజిక మాధ్యమ ప్రచారంలో తలమునకలైన సర్పంచి, వార్డు అభ్యర్థులు ఇక తాయిలాల దారి పడుతున్నారు. మాంసం, మద్యం పంపిణీ చేస్తున్నారు. కాదంటే స్వీట్లు, శీతల పానీయాలు పంపిస్తున్నారు. చికెన్ దుకాణా లతో ఒప్పందం చేసుకున్న అభ్యర్థులు మద్యం దుకాణాలకు సైతం అడ్వాన్సులు చెల్లించి కావలసిన సరుకు తెప్పించుకుంటున్నారు. పలు గ్రామపంచాయతీల్లో ఇంటికి కిలో చికెన్, మద్యం, ఒక బీరు, కూల్డ్రింక్ సీసా పంపిణీ చేస్తున్నారు. ఎక్కువ ఓట్లున్న కుటుంబానికి రెట్టింపు సరకు పంపిస్తు న్నారు. వార్డు సభ్యులు సైతం తమ ఓటు కోసం ఒక మద్యం సీసా పంపిణీ చేయడం గమనార్హం. ఇవి కేవలం తాత్కాలికమేనట పోలింగ్ ముందురోజు నగదు పంపిణీ చేయ నున్నట్లు సమాచారం. మంగళవారం రోజున వైన్స్ ల ముందు బారులు తిరటం జరిగింది...

## పలివెల గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గజ్జెల ధనలక్ష్మి బాలరాజు గౌడ్ గారి ఉంగరం గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపిద్దాం



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 09:**

పలివెల గ్రామపంచాయితీ ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగని, అవినీతిలేని సమాజం నిర్మించుకుందాం. బిఆర్ఎస్ మరియు గ్రామప్రజలు బలపరిచిన అభ్యర్థి శ్రీమతి గజ్జెల ధనలక్ష్మి బాలరాజు గౌడ్ గారినే గెలిపిద్దాం. ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం, ప్రజాసేవ తెలియని వారున్నారు. మద్యం, డబ్బులు పంచే వాళ్లున్నారు.. బాధ్యతగా పనిచేసే వారు మాత్రమే ఊరికి అవసరం. మీ విలువైన ఓటు వృధా కావొద్దు.. బాధ్యతగా, ఆలోచనతో ఓటేయండి అని గజ్జల ధనమ్మ బాలరాజ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, పూల వెంకటేష్, బండ భాస్కర్ రెడ్డి, పాలకూరి వెంకన్న, లెంకల శ్రీనువాసు రెడ్డి, పంతంగి శ్రీను, బత్తుల శేఖర్, నాతి స్వామి, రాంబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ పదవికి బిజెపి పార్టీ అభ్యర్థిగా కన్నే కంటి వెంకటేశ్వర చారి

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 09:**

మండలం మునిపంపుల గ్రామం ఉన్న ఊరు కన్న తల్లితో సమానం కన్నతల్లికి సేవ ఉన్న ఊరికి అభివృద్ధి చేయడానికి కంకణబద్ధుడనై ఉన్న నేను మీ చిట్టి చారి కన్నె కంటి వెంకటేశ్వర చారిని గ్రామ సర్పంచ్ పదవికి బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నాను.మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడగలరని కోరుతూ మన గ్రామ అభివృద్ధికి మంచి అవకాశాలు బోటి మీది గూడెంలో ప్రజలకు తాగునీటి కోసం మినరల్ ప్లాంట్ సొంత నిధులతో ఏర్పాటు,తుమ్మ భాయ్ గూడెంలో ప్రజల తాగునీటి కోసం మినరల్ ప్లాంట్ సొంత నిధులతో,ఏర్పాటు,గ్రామంలో విద్యార్థుల ఉన్నతికై గ్రంథాలయం ఏర్పాటు, గ్రామ సర్పంచ్ గా గెలిచిన మొదటి సంవత్సరములోనే స్వర్గపురి వాహనం ఉచితంగా అందించబడును, మహిళ ఉపాధి కోరకు, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి ఉపాధి కల్పించడం.

గ్రామంలో ఉన్న ప్రతి కాలనీలో సీసీ రోడ్డులను పూర్తి చేయడం,గ్రామంలో నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని సమస్యను తక్షణమే పరిష్కారం. డ్రైనేజీలను



ఎప్పటికప్పుడు క్లీన్ గా చేయడంతో పాటు అవసరం ఉన్న చోట అండర్ డ్రైనేజీ ఏర్పాటు, గ్రామంలోని యువత దేహదారుఢ్యానికి సంబంధించిన వ్యాయామ పరికరాలు ఏర్పాటు,కేంద్ర ప్రభుత్వ సౌకర్యంతో అలుగులు బ్రిడ్జిలు నిర్మాణం కోసం కృషి, ఊర్లో దొంగల బెడదను కట్టుదిట్టం చేయడానికి,ఊరికి సంబంధించిన ముఖ్య ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు.గ్రామములో స్మశాన వాటికలో స్నానానికి కావలసిన గదులు వసతులను గ్రామ సహకారంతో అన్ని వసతుల కోసం కృషి. కాబట్టి చిట్టి చారి కన్నెకంటి వెంకటేశ్వర చారి ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించి నన్ను ఆశీర్వదించగలరని నా యొక్క ప్రార్థన.

## పలివెల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చెరుకుపల్లి లక్ష్మి వెంకటయ్య గారి కత్తెర గుర్తు కు ఓటు వేద్దాం

**- గ్రామంను అభివృద్ధి చేసుకుందాం**



**మునుగోడు డిసెంబర్ 09 వెలుతురు:**

పలివెల సర్పంచ్ అభ్యర్థి చెరుకుపల్లి లక్ష్మి వెంకటయ్య బ్యాలెట్ నమూనా పత్రాలు చేతబూని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఓటు వేయాలని, పలివెల గ్రామ అభివృద్ధి ఏ విధంగా చేయాలని వివరిస్తూ ప్రతి ఓటరు డబ్బును కాదు, ప్రజల బాగోగులు చూసే అభ్యర్థిని చూసి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు బసరాజు యాదగిరి, మార్తా నర్సిరెడ్డి, దాడి జితేందర్ రెడ్డి, చిలువేరు సాయి, జాల వెంకన్న కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## పది సంవత్సరాల పాలనలో ఒక్క ఇల్లు రేషన్ కార్డు ఇవ్వలేదు

**- ప్రజపాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం తో పేదల కడుపు నిండుతుంది**

**- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం**

**- గెలుపు మీది అభివృద్ధి నాది**

**- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చండూరు వెలుతురు డిసెంబర్ 09:**

గత పది సంవత్సరాల పాలనలో గ్రామాలలో ఒక్క ఇల్లు ఇవ్వలేదని నూతన రేషన్ కార్డులు రాక పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు





మంజూరు చేశామని విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లులు మంజురవుతున్నాయని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రచార సరళిని పరిశీలించడానికి చండూరు నాంపల్లి మర్రిగూడెం మండలాల్లోని పలు గ్రామాలలో పర్యటించారు.. మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు వార్డు మెంబర్లని గెలిపించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు... సర్పంచులను గెలిపించే బాధ్యత మీదని అభివృద్ధి చేసే బాధ్యత నాదని, ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోయి ఇబ్బందులు ఎదుర్కొవద్దని హితవు పలికారు....

మహిళలకు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మహిళా సమాక్యలకు ఆర్టీసీ బస్సులు కొనుగోలు మన ఇంటికి ఉపయోగించే ఉచిత విద్యుత్తు,, రైతు భరోసా,,రైతు రుణమాఫీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు రైతులకు రాయితీపై విత్తనాలు యాంత్రిక పనిముట్లు, 500 రూపాయలకు గ్యాస్,లాంటి అనేక పథకాలు చేపట్టిందని గుర్తు చేశారు... నాంపల్లి మండల కేంద్రంలో విద్యాపరంగా పాఠశాలలు వైద్యపరంగా 30 పడగల ఆసుపత్రి నిర్మాణం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్యుత్ సమస్యల పరిష్కారం. తాగునీటి సమస్యల పరిష్కారం బస్ స్టేషన్, గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లాంటి అనేక పనులు చేపడుతున్నామన్నారు.. మునుగోడు మండలంలోని బోడంగిపర్తి తాస్కాన్ గూడెం చామలపల్లి గ్రామాలతో పాటు నాంపల్లి మండలంలో ని నరసింహుల గూడెం, రాందాస్ తండా, పెద్దాపురం, నాంపల్లి, తిరుమలగిరి, కేతపల్లి, తుంగపాడు మల్లపురాజుపల్లి, టి పి గౌరారం,వడ్డేపల్లి,గ్రామంతో పాటు నాంపల్లి మండల కేంద్రం, మర్రిగూడెం మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచార సరళిని పరిశీలించారు..



## సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత హామీలు నెరవేర్చకపోతే పదవికి రాజీనామా చేస్తా

### -నవాబ్ సుదర్శన్ గౌడ్

**పిట్లం వెలుతురు డిసెంబర్ 09:**

ఈ సందర్భంగా నవాబ్ సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ "నా పదవీకాలం సగం అంటే 2.5 ఏళ్లు పూర్తయ్యేలోగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే, ఎలాంటి పదవి మోహం లేకుండా నేను స్వయంగా సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ రాసి ప్రకటించారు. తమ మాట, తమ హామీల పరిరక్షణ పట్ల ప్రజల ముందే ప్రమాణం చేస్తున్నానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం పారదర్శక పాలన, మౌలిక వసతుల




మెరుగుదల, పంచాయతీ పనుల్లో ప్రజా భాగస్వామ్యం పెంపు వంటి అంశాలను ప్రధాన ప్రాధాన్యాలుగా తీసుకొని ముందుకు సాగనున్నట్లు తెలిపారు. గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని నమ్మకమిస్తున్న నవాబ్ సుదర్శన్ గౌడ్ తెలిపారు. పిట్లం గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్

**- ముగింపు వేడుకల్లో ఆకట్టుకున్న డ్రోన్ షో**

**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ డ్రోన్ షో అందరిని ఆకట్టుకుంది.




తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించే థీమ్‌లతో డ్రోన్ షో ఏర్పాటు చేశారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గతంలో అబుదాబిలో డ్రోన్ల ప్రదర్శనను మించి దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు సభ్యులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సమ్మిట్ 2025 ముగింపు వేడుకల్లో భారీగా బాణసంచా కాల్చారు. ఈ వెలుగుల్లో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది



# ఝరసంఘం మండలంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నాయకుల ప్రవేశం...**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంఘం మండలానికి చెందిన బేడా బుడగ సంఘం నాయకులు, మహిళలు సహా కాంగ్రెస్ పార్టీకి చెందిన భారీ సంఖ్యలో నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో చేరారు. గోపాల్, శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలు జహీరాబాద్ ఎమ్మెల్యే శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు సమక్షంలో జరిగింది. చేరిన నాయకులకు గులాబీ కండువాలు అందించి ఎమ్మెల్యే మాణిక్‌రావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి వినోద్ బాల్‌రాజ్‌ను అధిక మెజారిటీతో గెలిపించేందుకు పనిచేస్తామని, పార్టీతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రకటించారు.

# జహీరాబాద్‌లో బాధ్యతారహిత యూట్యూబ్ ఛానల్స్‌పై టీఆర్పీ పార్టీ ఫిర్యాదు

**- కుల వివక్ష రేపే వీడియోలను తీవ్రంగా ఖండించిన నేతలు...**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కొన్ని పెయిడ్ యూట్యూబ్ ఛానల్స్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నాయని టీఆర్పీ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో నాయకుల బృందం జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక పిర్యాదు నమోదు చేసింది. నాయకులు మాట్లాడుతూ, యూట్యూబ్‌లో ఎవరైనా బాధ్యత లేకుండా ఛానళ్లను నడుపుతూ, బీసీ సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన సాయిశ్వర్ చారి కుటుంబాన్ని కించపరుస్తూ మాట్లాడడం, అలాగే లైక్స్, వ్యూస్ కోసం మల్లన్న ని ఉద్దేశించి దూషణాత్మక వీడియోలు రూపొందించడం ద్వారా కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి వీడియోలు సామాజిక శాంతిని దెబ్బతీయడం మాత్రమే కాకుండా ప్రజలను ప్రేరేపించి తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి యూట్యూబ్ ఛానళ్లపై వెంటనే దర్యాప్తు చేసి సరైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికలను నిజ నిర్ధారణ లేకుండా దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మొడంపల్లి మండల అధ్యక్షుడు శీను, ప్రధాన కార్యదర్శి లతీఫ్, జర్మన్ మండల అధ్యక్షుడు రాకేష్‌తో పాటు పలువురు టీఆర్పీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మల్టీ ఓమిక్స్ ల్యాబ్స్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:**



పీ-5 సొల్యూషన్ తో మల్టీ ఓమిక్స్ ల్యాబ్స్ అప్రోచ్ తో వైద్య రంగంలో విప్లవాన్ని సృష్టిస్తోన్న యూఎస్ బేస్డ్ కంపెనీ విజ్జీ హెూల్డింగ్ ఐఎన్ సీ(VIZZHY holding Inc..) ఇకపై తెలంగాణ సేవలంది చనుంది. ఈ మేరకు 'తెలంగాణ రైజింగ్ - 2047' గ్లోబల్ సమ్మిట్ లో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదిరింది. విజ్జీ హెూల్డింగ్ ఐఎన్ సీ ఫౌండర్, సీఈఓ డాక్టర్ విష్ణు వర్ధన్ నేతృత్వంలో ఆ సంస్థ ప్రతినిధులు పిట్స్ బర్గ్ యూనివర్సిటీ డీన్, వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ అనంత శేఖర్, విజ్జీ కో - ఫౌండర్ పీఎస్ కళ్యాణ్ చక్రవర్తి, సంస్థ ప్రతినిధులు మంగళవారం గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి భేటితో భేటి అయ్యారు. దాదాపు 10 నిమిషాలకు పైగా సాగిన ఈ భేటిలో వైద్య రంగంలో వీజ్జీ తెచ్చిన ఆవిష్కరణలు, సేవలను విని సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు మంచి ఆరోగ్యం, వైద్య సేవలు అందంచే దిశలో వీజ్జీతో ఎంఓయూకు అంగీకారం తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో వీజ్జీ కంపెనీ ప్రతినిధులు డాక్టర్ అనంత శేఖర్, కళ్యాణ్ చక్రవర్తి మధ్య అవగాహనం ఒప్పందం జరిగింది. అనంతరం సంస్థ ప్రతినిధులు డాక్టర్ అనంత శేఖర్, కళ్యాణ్ చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ... పీ %-% 5 సొల్యూషన్స్ తో మల్టీ ఓమిక్ అప్రోచ్ తో విజ్జీ ల్యాబ్స్ తెలంగాణ కు వస్తోందన్నారు. ఇప్పటి వరకు అమెరికా లోని పిట్స్ బర్గ్ తర్వాత రెండోవ ల్యాబ్ ను తెలంగాణలోనే ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇందుకు అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ల్యాబ్స్ ద్వారా ఐదేండ్ల ముందు మానవ శరీరంలో రాబోయే రుగ్మతలు, ప్రాణాంతకరమైన వ్యాధులను గుర్తించవచ్చన్నారు. ఈ హెల్త్ చెకప్ లతో ముందుగానే కావాల్సిన వైద్యం తీసుకోవచ్చన్నారు.

**పదేండ్లలో రూ.2500 కోట్ల పెట్టుబడులు...**

రాబోయే పదేండ్ల తెలంగాణలో విజ్జీ రూ. 2500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు సంస్థ కో ఫౌండర్ పీసీ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. తొలుత హైదరాబాద్ వేదికగా మల్టి ఓమిక్ ల్యాబ్ పని చేస్తోందని, పదేండ్లలో ఈ ల్యాబ్ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు. కాగా... వైద్య రంగంలో తాము తీసుకువస్తోన్న ఈ పీ%-% 5 సొల్యూషన్ పై సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారన్నారు. త్వరలో చేపట్టబోయే అమెరికా పర్యటనలో పిట్స్ బర్గ్ యూనివర్సిటీని లోని వీజ్జీ ల్యాబ్స్ ను సందర్శిస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే తెలంగాణ ఆరోగ్యం రంగంలోకి విజ్జీ హెూల్డింగ్ ఐఎన్‌ఎసీ కి స్వాగతం పలికారన్నారు.

# నందిగామలో ప్రచార హెూరు

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి విక్రమ్ గౌడ్‌ను విజయం దిశగా నడిపించండి: కాట శ్రీనివాస్ గౌడ్**



**నందిగామ వెలుతురు డిసెంబర్ 09:**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ కి మద్దతుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట





శ్రీనివాస్ గౌడ్ మంగళవారం రోజున విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శించి గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి, కరపత్రాలను అందజేస్తూ గ్రామ అభివృద్ధికి విక్రమ్ గౌడ్ వంటి నిబద్ధత కలిగిన నాయకుడు అత్యవసరమని వివరించారు. అభివృద్ధి కోసం, పారదర్శక పాలన కోసం, గ్రామం కోసంతమ విలువైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి విక్రమ్ గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కాట శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులను కోరారు.

# కాంగ్రెస్ గ్యారంటీలు మోసపూరితమే

**- - గ్రామాభివృద్ధి కేసీఆర్ పాలనలోనే సాధ్యం.... ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 09:**
సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఝరసంఘం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు వినోద - బాల్ రాజ్ మరియు వార్డ్ సభ్యుల తరపున ప్రచార కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే హామీలతో ముందుకు వస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు.దమాణిక్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి దిశగా సాగాయని గుర్తుచేశారు.



రైతుబంధు, రైతు బీమా, ఎరువుల సరఫరా, రైతులు పండించిన వడ్లు ప్రభుత్వమే కొనుగోలు చేయడం వంటి పథకాల ద్వారా రాష్ట్రంలోని రైతులకు భారీ స్థాయిలో మద్దతు లభించిందని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ, పచ్చదనం, గ్రామ సమస్యల పరిష్కారం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ పాలనలోనే జరిగాయని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను విజయం సాధింపజేయాలని, వాటి ద్వారా గ్రామాల్లో అభివృద్ధి వేగం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ సీఎం అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, గ్రామాల పురోగతి, ఇవన్నీ కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. ఓటు వేయడానికి ముందుగా ఒక్కసారి ఆలోచించాలని, వ్యక్తిగత స్వార్థం కాకుండా గ్రామాభివృద్ధి ముఖ్యం కాబట్టి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు.

# హైదరాబాద్‌ను పిల్మ్ గ్లోబల్ అభివృద్ధికి సహకారం

**- సీఎం రేవంత్ ఆప్యాయంగా పిలిచినందుకు థాంక్స్**

**- మెగాస్టార్ చిరంజీవి వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**
హైదరాబాద్‌ను ఫిలిమ్ గ్లోబల్ హబ్‌గా చేయాలనే అంశాన్ని ముఖ్యమంత్రి ఎంతో ధైర్యంగా నాతో చెప్పారని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఫ్యూచర్ సిటీకి అన్ని రకాల సెక్టార్లను ఆహ్వానించడం రేవంత్ రెడ్డి ఒక్కరికే సాధ్యమైందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. తెలంగాణాలో అన్ని వనరులు ఉన్నాయని.. ప్రపంచానికి హైదరాబాద్ సినిమా హబ్ గా మార్చేందుకు తామంతా సీఎం వెంట ఉంటామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో రెండో రోజు జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో టాలీవుడ్ నటుడు మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. తనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారని ఈ సందర్భంగా మెగాస్టార్ గుర్తుచేశారు. సీఎం కోరిక మేరకు ఎంతో ఆనందంగా ఇక్కడకు వచ్చానని చెప్పారు. ఇదో గొప్ప సమ్మిట్ అని కొనియాడారు. ఈ సమ్మిట్ కోసం ఆహ్వానించేందుకు భట్టి విక్రమార్క తన వద్దకు వచ్చారని చిరు పేర్కొన్నారు. సినిమా షూటింగ్ సందర్భంగా ఆ సమయంలో తాను హీరోయిన్‌తో డ్యాన్స్ చేస్తూ ఉన్నానని చెప్పుకొచ్చారాయన. 'గొప్ప సమ్మిట్ ఇది. తెలంగాణ రైజింగ్ కొత్త ఇనిషియేటివ్. చాలా ఆనందంతో ఇక్కడికి వచ్చాను. చిరంజీవిని ఒక్కడినే ఇక్కడ కూర్చోబెట్టారని ఎవరూ అనుకోవద్దు. సినిమా సొసైటీ గురించి తెలిసిన వ్యక్తిగా నన్ను ఆహ్వానించారు. పరిశ్రమ మనిషిగా మాత్రమే ఇక్కడకు వచ్చాను. యువతను గురించి మాట్లాడుతూ.. ఎంటర్‌టైన్మెంట్ వైపునకు మళ్లిస్తే వ్యసనాలకు దూరమయ్యే అవకాశముందన్నారు. సరైన మౌలిక వసతులను కల్పిస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ హబ్‌గా మారుతుందని చిరు వివరించారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా తాము సహకరిస్తామని ఫ్యూచర్ వేదికగా మెగాస్టార్ ప్రకటించారు.

# భానూర్ గ్రామాభివృద్ధికి తోకల శాంతయ్యే సరైన నాయకుడు - కాట శ్రీనివాస్ గౌడ్





**భానూర్ వెలుతురు డిసెంబర్ 09:**
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, భానూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తోకల శాంతయ్య గారికి మద్దతుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంగళవారం రోజున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో సమావేశమై భానూర్ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన కోసం శాంతయ్య గారు అర్హత కలిగిన నాయకుడని గుర్తుచేశారు. గ్రామ ప్రగతికి తోడ్పడే నాయకుడిని ఎన్నుకోవాలని, తమ అమూల్యమైన ఓటును ఉంగరం ?? గుర్తుపై వేసి తోకల శాంతయ్య గారిని అధిక మెజారిటీతో గెలిపించాలని కాట శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులను అభ్యర్థించారు.

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

- రెండ్రోజులు పాటు అట్టహాసంగా సాగిన సదస్సు
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల
- సీఎం రేవంత్‌పై ఆనంద్ మహీంద్ర ప ప్రశంసలు
- విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బిఐ గవర్నర్ దువ్వూరి







**హైదరాబాద్,డిసెంబర్9 వెలుతురు:**
భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు. సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని కితాబిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతకు అభినందనలు తెలిపారు. 'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8-9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. అందరి సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. 'తెలంగాణ భవిష్యత్తుకు ఈ డాక్యుమెంట్ ఒక దిక్సూచి. డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని రంగాల మేధావుల సలహాలు తీసుకున్నాం. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని చెప్పారు.

# లారీలు ఢీకొని డ్రైవర్ సజీవ దహనం

**- ప్రకాశం జిల్లా బెస్తవారిపేట వద్ద ఘటన**

**బెస్తవారిపేట,డిసెంబర్9( వెలుతురు):**
ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బెస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ దురెటనలో ఒక లారీ డ్రైవర్ క్యాబిన్‌లోనే చిక్కుకుపోయి మంటల్లో కాలి సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళ్తే, అనంతపురం నుంచి టమాటా లోడ్‌తో రాజమండ్రికి వెళ్తున్న లారీ పెంచికలపాడు వద్దకు రాగానే టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీనితో లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు టమాటా లారీ బోల్తా పడగా, ఆయిల్ ట్యాంకర్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పైడికొండల దుర్గారావు (40) క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. ఆ వెంటనే లారీలో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. దీంతో అతను అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు. మృతుడిని పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వాసిగా గుర్తించారు. విశాఖ సమీపంలోని పరవాడ నుంచి చమురు లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఒక సిమెంట్ పరిశ్రమకు వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో చలి పంజా..

**- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత**

**- సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగతలు నమోదు**



**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**
తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష‘ ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

# స్కూళ్లకు 6 రోజుల సెలవు

**- ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందర్భంగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర?యం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# వివాదంలో మాజీ సర్పంచ్



**ఖమ్మం, డిసెంబర్9( వెలుతురు):**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు విడతల నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. మరో మూడు రోజుల్లో తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో నేతల ప్రచారంతో పల్లెలు హోరెత్తుతున్నాయి. ఎత్తులు, చిత్తులు, వ్యూహాలు, ప్రణాళికలు.. దావత్‌లు, కానుకల పంపిణీ ఇలా అన్నీ జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ మాజీ సర్పంచ్ చేష్టలు అందరినీ షాక్‌కు గుచిచేస్తున్నాయి. ఆ గ్రామ ప్రజలను భయపెడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ నారపోగు నాగరాజు చేస్తున్న అసాధారణ ఆచారాల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పగలు రాజకీయ కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్న నాగరాజు, రాత్రి సమయంలో తాంత్రిక పూజలు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అన్నం రాసులపై మాంసం, రక్త సమర్పణలు చేసి నిమ్మకాయను గాలిలో ఎగరవేసే దృశ్యాల వీడియోలు వైరల్ చేస్తున్నారు. అమాయక గిరిజన సముదాయాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాలు చేస్తున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. డబ్బు సంపాదన ఉద్దేశంతో మూఢ విశ్వాసాలను ప్రోత్సహిస్తున్నారని గ్రామవాసులు ఫిర్యాది చేస్తున్నారు.మాజీ సర్పంచ్ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని కొమ్ముగూడెం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అతడిని అరెస్టు చేయాలని తమను కాపాడాని వేడుకుంటున్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే నాగరాజు గతంలో నకిలీ పాస్‌పోర్టు కేసులో శిక్ష అనుభవించాడు. బయటకు వచ్చాక రాజకీయ నాయకుడిగా, పెద్దమనిషిగా చెలామణి అవుతున్నాడు. తాజాగా తన చేష్టలతో ప్రజలను భయపెడుతున్నాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. మాజీ సర్పంచ్ నారపోగు నాగరాజు క్షుద్రపూజలు చేస్తూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# కాంగ్రెస్ బ్లేమ్ గేమ్‌కు బీజేపీ, బీఆర్ఎస్ పరేషాన్



**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):**
అటు.. ఇటు తిరిగింది.. కథ మళ్లీ మొదటికి వచ్చింది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ అప్పుడు చర్చ టాక్స్. కారు, కమలం పొత్తు అంటూ లేటెస్ట్ హాట్ టాపిక్. పంచాయతీ ఎన్నికల వేళ అటు గులాబీ క్యాడర్‌లో..ఇటు కాషాయ దళంలో చర్చకు దారితీస్తోన్న అతిపెద్ద అంశమిది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని గత ఎన్నికలప్పటి నుంచి ప్రచారం చేసుకుంటూ వస్తున్నారు కాంగ్రెస్ లీడర్లు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని..గులాబీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ రకరకాల విమర్శలు, ఆరోపణలు, గాసిప్‌లు చక్కర్లు కొట్టాయి. ఇప్పుడు సర్పంచ్ ఎలక్షన్ జరుగుతున్న టైమ్‌లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు కొత్త రచ్చ..అటు కారు..ఇటు కమలం క్యాడర్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌గా మారింది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకోబోతున్నాయని..బీజేపీ హైకమాండ్‌తో గలాబీ పార్టీ నేతల ప్రాథమిక చర్చలు కంప్లీట్ అయ్యాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాదిలో బీజేపీ, బీఆర్ఎస్ ఎన్నికల పొత్తుపై స్పష్టత వస్తుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ఇటు బీజేపీలో, అటు గులాబీ పార్టీలో చర్చ జరుగుతోంది. కేవలం చర్చ మాత్రమే కాదు..ఈ రెండు పార్టీల్లో కొంత మంది నాయకులు అది జరుగుతుందని నమ్ముతున్నారట కూడా.బీజేపీ, బీఆర్ఎస్.. రెండు పార్టీలు ఒక్కటేనని పదే పదే అధికార కాంగ్రెస్ ప్రచారం చేయడం కూడా ఇందుకు కారణమన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవకతవకలు విచారణలు చేపించకపోవడానికి..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో గులాబీ పార్టీకి ఉన్న మధ్య రహస్య బంధమే కారణమని ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ లీడర్లు. దానికి కొనసాగింపులో భాగంగానే రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిపి పోటీ చేస్తాయన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్‌తో పొత్తు ప్రచారాన్ని బీజేపీ అధిష్టానం కొట్టిపారేసినట్లు తెలుస్తోంది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పార్టీ ముఖ్యనేతల సమావేశంలో బీఆర్ఎస్‌తో పొత్తు అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు.. అలాంటిదేమి లేదని క్లారిటీ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఎవరితో పొత్తు ఉండదని, అపోహలు మాని వచ్చే ఎన్నికల నాటికి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సంతోష్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.పొత్తులకు సంబంధించి బీజేపీ హైకమాండ్ ఇలా ఎప్పటికప్పుడు క్లారిటీ ఇచ్చినా తెలంగాణ కమలనాథులకు మాత్రం ఎక్కడో డౌట్ కొడుతోందట. కాంగ్రెస్ పార్టీ సందర్భం దొరికినప్పుడల్లా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నా..బీజేపీ పెద్దలు మాత్రం అంతర్గత సమావేశాల్లో అలాంటిదేమి లేదని చెప్పడం మినహా.. దీటుగా తిప్పికొట్టడం లేదన్న టాక్ వినిపిస్తోంది.గతంలో బీఆర్ఎస్‌తో పొత్తు ప్రచారాన్ని తిప్పికొట్టడంలో విఫలం కావడంతో 2018 , 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి నష్టం జరిగిందని నేతలు గుర్తు చేస్తున్నారట. 2018 ఎన్నికలకు ముందు అప్పుడు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షా తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు ఉండదని చెప్పినా..కొంత మంది బీజేపీ ముఖ్యనేతలు నమ్మలేని అంటున్నారు. ఇలా కొందరు నాయకులు అనుమానంతోనే కాలం వెల్లదీయడంతో ఆ ప్రభావం అప్పటి ఎన్నికల్లో గట్టిగానే పడిందన్న చర్చ జరుగుతోంది.ఇక రెండేళ్ల క్రితం 2023లో జరిగిన ఎన్నికల్లోను బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న ప్రచారం జోరుగా జరిగింది. దాన్ని తిప్పికొట్టడంలో బీజేపీ విఫలమైందని, అందుకే ఇంకా కొన్ని ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకోవాల్సి ఉన్నా.. 8కి పరిమితం కావాల్సి వచ్చిందని అంటున్నారట. ఇక బీజేపీతో పొత్తుపై ఇటు బీఆర్ఎస్ పార్టీలోనూ చర్చ జరుగుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సందర్భం వచ్చినప్పుడల్లా ఎవరితో పొత్తు ఉండదని చెబుతూనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తామంటున్నారు. అయినా రెండు పార్టీల నేతల్లో ఎక్కడో చిన్న అనుమానం మాత్రం ఉందట. మరి పొత్తు ఉంటుందో లేదో కాలం..రాజకీయ పరిస్థితులే డిసైడ్ చేయాలి.

# తెలంగాణలో రెండు కొత్త ఎయిర్ పోర్టులు



**హైదరాబాద్, డిసెంబర్9( వెలుతురు):**
తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. కొత్తగూడెం, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాలు సాధ్యం కాదని, నిజామాబాద్‌లోని జక్రాన్‌పల్లిలో మాత్రం అవకాశం ఉందని తెలిపింది. కొత్తగూడెం విషయంలో సాంకేతిక, భూ సంబంధిత సమస్యలు అడ్డంకిగా మారాయని చెప్పారు. వరంగల్ విమానాశ్రయ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం భూమిని అప్పగించడంపైనే ఆధారపడి ఉంటుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.తెలంగాణలో కొత్తగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టీకరణ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాల్లో కొత్తగూడెం, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాల నిర్మాణం సాధ్యం కాదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ రాజ్యసభకు తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాం (పెద్దపల్లి), కొత్తగూడెం, మహబూబ్‌నగర్, జక్రాన్‌పల్లి (నిజామాబాద్)లలో ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం స్థలాలను ప్రతిపాదించినట్లు వివరించారు. అంతర్గాం స్థలం మినహా మిగిలిన మూడు ప్రతిపాదిత స్థలాలపై అధ్యయనం ఇప్పటికే పూర్తయిందన్నారు. ఈ అధ్యయన ఫలితాల ప్రకారం.. కొత్తగూడెం, మహబూబ్‌నగర్ స్థలాల్లో ఎయిర్‌పోర్టుల నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదని తేలిందన్నారు. అయితే నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్‌పల్లిలో మాత్రం విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతిక అవకాశం ఉన్నట్లు కేంద్రమంత్రి స్పష్టం చేశారు.కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు అంశం కొన్నేళ్లుగా చర్చలో ఉంది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం జిల్లా యంత్రాంగం కొత్తగూడెం మండలం రామవరం, సుజాతనగర్, చుంచుపల్లి గ్రామాలకు సమీపంలో సుమారు 950 నుంచి 954 ఎకరాల స్థలాన్ని గుర్తించింది. ఇందులో దాదాపు 200 ఎకరాల వరకు పట్టా భూమి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ భద్రాచలం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతం ఉండటం వలన, విమానాశ్రయం నిర్మాణానికి స్థలం అనువుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వెల్లడించింది.గుర్తించిన స్థలాన్ని పరిశీలించడానికి గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, కేంద్ర బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో సమీపంలో ఉన్న వాగులు, అటవీ ప్రాంతం, అలాగే ఇతర భూ సంబంధిత అంశాలను పరిశీలించారు. అయితే.. ఏఏఐ అధికారులు నిర్వహించిన సమగ్ర సాంకేతిక అధ్యయనంలో, ఈ స్థలంలో ఉన్న సాంకేతిక, భూ సంబంధిత సమస్యల కారణంగా విమానయానానికి ఇది అనువుగా లేదని ప్రతికూల నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ ప్రతికూల నివేదిక కారణంగానే ప్రస్తుతం ఈ ప్రతిపాదన సాధ్యం కాదని కేంద్రం తేల్చి చెప్పింది. తాజా సమాచారం ప్రకారం.. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతంలో కాకుండా, దుమ్ముగూడెం మండలంలో అనువైన స్థలం ఉందా? అని అధికారులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది.వరంగల్‌లోని మామూనూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ విషయంలో కేంద్రమంత్రి మురళీధర్ మొహోల్ మరో అంశాన్ని స్పష్టం చేశారు. వరంగల్ ఎయిర్‌పోర్టు ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI) చేతిలో ఉందన్నారు. దీని అభివృద్ధి అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సిన 253 ఎకరాల భూమిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని పూర్తి స్థాయిలో అప్పగించిన తర్వాతే.. దాని అభివృద్ధి ప్రక్రియను ఏఏఐ చేపట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.

# జనవరి 1 నుంచి మదనపల్లి జిల్లా...




**తిరుపతి, డిసెంబర్9( వెలుతురు):**
ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కొత్త జిల్లాల్లో పారిపాలన ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లె జిల్లాలో పరిపాలన షురూ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2026 జనవరి 1 నుంచి పరిపాలన ప్రారంభం కాబోతున్నట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ కార్యాలయాల ఎంపికపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఏపీలో పాలనా వికేంద్రీకరణ, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే లక్ష్యంతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వం. కొత్త జిల్లాలకు సంబంధించి ఇటీవలే ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే కొత్త జిల్లాల్లో పరిపాలన ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మదనపల్లె కేంద్రంగా కొత్తగా ఏర్పాటైన జిల్లాలో.. 2026 జనవరి 1 పరిపాలన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది.కొత్త జిల్లాలో పారిపాలనకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలు అందినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు ఎంపిక చేయడంపై కలెక్టర్ నిషాంత్ కుమార్ దృష్టి సారించారు. ఇప్పటికే మదనపల్లెలో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని.. నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంగా ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ఇటీవల ప్రారంభించిన డీఎల్‌డీవో కార్యాలయంలో.. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇక ఇతర విభాగాల కార్యాలయాల కోసం కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.మదనపల్లెలోని బీటీ కాలేజీలో కొన్ని విభాగాలను, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలకు తాత్కాలికంగా వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఇవి సరిపోకపోతే.. ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో పరిపాలనకు సంబంధించి దాదాపు 60 విభాగాలుంటాయి. వీటికి తాత్కాలిక కార్యాలయాలు అవసరం. అయితే అందులో 50 శాతం కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేయొచ్చనే అభిప్రాయానికి వచ్చారు అధికారులు. మిగతా కార్యాలయాలను.. ప్రైవేటు భవనాల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.మరికొన్ని రోజుల్లో కార్యాలయాలను ఎంపిక చేసి.. ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆఫీస్ ఏర్పాటుకు భవనం ఇంకా దొరకలేదని తెలుస్తోంది. జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలు కొత్త జిల్లాలోని బీటీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. కాగా, మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు అయింది. మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లు ఈ కొత్త జిల్లాలో ఉన్నాయి. కాగా, పుంగనూరు నియోజకవర్గంలో రొంపిచెర్ల మండలం మదనపల్లె జిల్లాలో ఉండనుంది. కానీ చిత్తూరు రెవెన్యూ డివిజన్ కిందికి వస్తోంది. గెజిట్ నోటిఫికేషన్‌లో కూడా ఇలాగే ఉంది. అందుకే ఆ మండలాన్ని పీలేరు రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలనే డిమాండ్ వినిపిస్తోంది.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

**- ఓటమి భయంతో ఘాతుకం**

**- సంగారెడ్డి జిల్లాలో ఘటన**



**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**
తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మ ృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్9( వెలుతురు):**



ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలవడం ఇదేం కొత్త కాదు. మొన్నటికి మొన్న.. తృణమూల్ కాంగ్రెస్ ముస్లిం ఓటు బ్యాంకు ముగిసిపోతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'పిక్చర్ అభి బాకీ హై' అంటూ కామెంట్లు చేయడం వివాదాస్పదంగా మారింది. హుమాయున్ కబీర్ నుంచి బాబ్రీ మసీదు ప్రకటన వెలువడిన వెంటనే పార్టీ నుంచి ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు టీఎంసీ ఓ ప్రకటన జారీ చేసింది. దీంతో డిసెంబర్ 22న కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కబీర్ వెల్లడించారు. ఈ రాజకీయ పరిణామాల నడుమ తాజాగా కబీర్ బాబ్రీ మసీదు వ్యాఖ్యలు మరోసారి దుమారం రేపాయి. బాబ్రీ మసీదు విరాళాలకు సంబంధించి నిధులు ఒక్క రోజులోనే హుమాయున్ ఇంట్లో పేరుకుపోయినట్లు తెలుపుతున్నట్లు ఉన్న ఓ వీడియోని హుమాయున్ కబీర్ తన ఫేస్‌బుక్ ఖాతా నుంచి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మొత్తం 11 ట్రంక్‌ల విరాళాలు సేకరించినట్లు హుమాయున్ కబీర్ ఈ సందర్భంగా తెలిపారు. కోడ్ ద్వారా అతని బ్యాంకు ఖాతాలో రూ.9.3 మిలియన్లు జమ చేసినట్లు.. అందుకోసం డబ్బును లెక్కించడానికి ముప్పై మందిని నియమించడానికి లెక్కింపు యంత్రాన్ని కూడా ఆ వీడియోలో చూపించారు. బీజేపీ నుంచి వచ్చిన నిధులతోనే తాను ఈ మసీదును నిర్మిస్తున్నానని అందరూ మాట్లాడుతున్నారని, అది అబద్ధం అని నిరూపించడానికే తన ఈ ప్రత్యక్ష వీడియో నిదర్శనమని హుమాయున్ చెప్పడం గమనార్హం. డబ్బు లెక్కింపు ప్రక్రియ సీసీటీవీ పర్యవేక్షణలో జరుగుతుందని, తన బాబ్రీ మసీదును విరాళంగా వచ్చిన డబ్బుతోనే నిర్మిస్తామని హుమాయున్ కబీర్ వెల్లడించారు.

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

**- ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు**



**అమరావతి, డిసెంబర్9(వెలుతురు):**
శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీక ృష? వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

# కర్నూలు చుట్టూ ఓఆర్ఆర్




**కర్నూలు, డిసెంబర్9(వెలుతురు):**
ర్నూలు నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి రాకుండా బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించేందుకు 17 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల కూడళ్ల వద్ద ఇబ్బందులు తగ్గి, ప్రయాణం సులభతరం అవుతుందని అధికారులు ఆశిస్తున్నారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఈ కర్నూలు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అవసరమైన చోట్ల రింగ్ రోడ్డును ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు అధికారులు నివేదికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. కర్నూలులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ముఖ్యంగా కూడళ్ల వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి ప్రవేశించకుండా మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బస్సులు, భారీ వాహనాలు నగరంలోకి రాకుండా నేరుగా బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లేలా రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రణాళికతో కూడళ్ల వద్ద వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ, ఆర్అండ్‌బీ అధికారులు రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ పనులు పూర్తయితే, నగరంలో ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గుతాయని అధికారులు తెలిపారు.కర్నూలు నగరం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం, 200 అడుగుల వెడల్పుతో 17 కిలోమీటర్ల మేర ఈ రింగ్ రోడ్డును నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని నగరపాలక, ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటికే పరిశీలించారు. మూడు నెలల్లో డీపీఆర్ తయారు చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రింగ్ రోడ్డు నిర్మాణానికి గల ముఖ్య కారణం, నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని తగ్గించడం. భవిష్యత్తులో కర్నూలు నగరం మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులు భావిస్తున్నారు.ఈ రింగ్ రోడ్డు వల్ల నగరంలోకి ప్రవేశించే వాహనాలు నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారం తగ్గుతుంది. ప్రస్తుతం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ఎంత ట్రాఫిక్ ఉందో అధికారులు అంచనా వేయనున్నారు. ఈ అంచనా ఆధారంగానే రింగ్ రోడ్డు డిజైన్, ఇతర సాంకేతిక అంశాలు ఖరారు చేయబడతాయి. డీపీఆర్ తయారీ పూర్తయిన తర్వాత, ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపనున్నారు. నిధులు మంజూరైతే, రింగ్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, కర్నూలు నగరం మరింత సుందరంగా, సులభంగా ప్రయాణించే వీలు కలుగుతుంది. ఈ కొత్త రింగ్ రోడ్డు కల్లూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తుంది. వాహనాలు పట్టణంలోకి రాకుండా బయటి నుంచే వెళ్లేలా ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. లక్ష్మీపురం బైపాస్ నుంచి కోడుమూరు రోడ్డులోని పెద్దపాడు వరకు 7.2 కిలోమీటర్ల మేర మొదటి దశ నిర్మాణం ఉంటుంది. ఆ తర్వాత, పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి అయిన ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు మరో 9.9 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డును అనుసంధానం చేస్తారు. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల సూరత్ హైవేపై వెళ్లే వాహనాలు కల్లూరు పట్టణంలోకి రాకుండా, కోడుమూరు మార్గాన్ని ఉపయోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఇది పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, భవనాలు లేదా ప్రైవేటు భూములు కోల్పోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం ఎక్కువగా ప్రభుత్వ భూమిలోనే జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, ప్రజలకు ప్రయాణం చాలా సులభతరం అవుతుందని, సమయం ఆదా అవుతుందని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ పేర్కొన్నారు. ఇది పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుంది.

# మళ్లీ రాజకీయాల్లోకి జయప్రద...



**విజయవాడ, డిసెంబర్9(వెలుతురు):**
సినీనటి జయసుధ తిరిగి రాజకీయాల్లోకి వస్తారన్న ప్రచారం జరుగుతుంది. జయసుధ గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. కానీ జయసుధ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి వస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. గతంలో సికింద్రాబాద్ శాసనసభ్యురాలిగా జయసుధ పనిచేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యురాలిగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్ శాసనసభ్యురాలిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి పెద్ద యెత్తున్ నిధులు తెచ్చుకున్నారు. అప్పట్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జయసుధకు కాంగ్రెస్ సీటు దక్కింది. ఎమ్మెల్యేగా కూడా గెలిచారు. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ లో కొనసాగిన జయసుధ తర్వాత ఏ పార్టీలోనూ చేరలేదు. కాంగ్రెస్, వైసీపీ, బీజేపీలో చేరిన జయసుధ ఇప్పుడు ఏ పార్టీలో చేరనున్నారన్నది మాత్రం తెలియరాలేదు.తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా టాలివుడ్ లో స్థిరపడ్డారు. అయితే ఆమె ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోవడంతో పాటు వైఎస్ మరణం తర్వాత జయసుధ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. అయితే కొంత కాలం క్రితం తెలంగాణకు చెందిన ఓ నిర్మాతతో కలిసి జయసుధ బీజేపీ నేత కిషన్‌రెడ్డిని కలిసినప్పుడు ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగింది. బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీలో చేరకి సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా జయసుధ పోటీ చేసే అవకాశం ఉందని అప్పట్లో పెద్దయెత్తున ప్రచారం జరిగింది. కానీ అవేమీ కార్యరూపం దాల్చలేదు. తర్వాత వైసీపీలో చేరారు. కండువా కప్పుకున్నారు. తర్వాత ఆ పార్టీకి కూడా దూరంగానే ఉన్నారు. రాజకీయాలకు స్వస్తిచెప్పి సినిమాల్లో బిజీగా మారారు. కానీ తాజాగాఆమె తిరిగి రాజకీయాల్లోకి వస్తారని, అదీ ఏపీ నుంచి రాజకీయాల్లోకి వస్తారని చెబుతున్నారు.సహజనటి జయసుధ సొంత గ్రామం కృష్ణా జిల్లాలోనే ఉంది. అందుకే జయసుధ ఏపీ రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్నారంటున్నారు. కానీ జయసుధ మాత్రం తాను రాజకీయాల్లోకి వచ్చే విషయాన్ని కొట్టిపారేయడం లేదు. తనను రాజకీయాలలోకి ఎవరైనా ఆహ్వానిస్తే వస్తానని ఆమె తాజాగా మీడియాకు చెప్పడం విశేషం. తనకు కూడా రాజకీయాల పట్ల ఆసక్తి ఉందని, అయితే ఏ పార్టీలో చేరేదీ తాను చెప్పలేనని జయసుధ అన్నారు. రాజకీయాల్లోకి రావాలని కోరితే వస్తానని జయసుధ అనడంతో ఆమె ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై విమర్శలు చేశారు. పవన్ కొబ్బరి తోటలు ఎండిపోవడానికి, తెలంగాణ దిష్టి వ్యాఖ్యలను తప్పుపట్టారు. అదే సమయంలో ఎక్కడా మతమార్పిడులు జరగడం లేదని చెప్పడంతో జయసుధ చూపు వైసీపీ వైపు ఉందా? లేక టీడీపీ లో చేరతారా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే ఉంది.

# కూటమిని చీల్చేది ఎలా...

**విజయవాడ, డిసెంబర్9(వెలుతురు):**
ఏపీలో రాజకీయం ఆసక్తిగా మారుతుంది. ముఖ్యంగా కూటమి పార్టీల మధ్య చక్కటి సమన్వయం కొనసాగుతోంది. ఇది ఎంత మాత్రం రుచించడం లేదు జగన్మోహన్ రెడ్డిని అభిమానించే వారికి. ఆయన మంచి కోరే వారు చాలామంది తటస్తులుగా ఉన్నారు. వారు సైతం కూటమిగా ఉంటే జగన్మోహన్ రెడ్డికి లాభం లేదని తేల్చేస్తున్నారు. అందుకే కూటమి పార్టీలు విడిపోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. సాక్షి మీడియాతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ సోషల్ మీడియా సైనికుల వలే పని చేస్తున్నారు కూటమి పార్టీల మధ్య గొడవల కోసం. జన సైనికులపై సానుభూతి చూపుతూ టిడిపి పై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు జనసేన ముసుగులో. కానీ కూటమిలో కింది స్థాయి శ్రేణులు ఏవేవో విభేదాలు చూపుతున్నాయి తప్ప.. నాయకత్వంలో నిర్ణయంలో ఎంత మాత్రం మార్పు లేదు. మరో 15 సంవత్సరాలు పాటు కూటమి కొనసాగుతుందని పవన్ కళ్యాణ్ ఇదివరకే చాలాసార్లు చెప్పారు. ఇప్పుడు చంద్రబాబుతో పాటు లోకేష్ అదే మాట చెబుతుండడంతో జగన్ సన్నిహితులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ తమిళనాడు వెళ్లి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలకు ముందు ఎన్నో రకాల సమస్యల నడుమ ధర్మం వైపు నిలబడ్డానని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం కీలకంగా మారిన విషయాన్ని చెప్పుకొచ్చారు. ఇప్పుడే కాదు అన్నివేళలా పవన్ కళ్యాణ్ అదే విషయాన్ని చెబుతున్నారు. కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కూటమిలో నాయకత్వం విషయంలో పక్కన పెడితే.. ఎవరు నాయకత్వం వహిస్తారన్న ప్రశ్న తలెత్తకుండా.. మేము గొప్ప మీరు గొప్ప అన్న తేడా లేకుండా దాదాపు ఏడాదిన్నర పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్లారు. తమ మధ్య పొత్తు విచ్ఛిన్నం కాదు అని సంకేతాలు పంపగలరు. తమ మధ్య విభేదాలు వచ్చే అవకాశం లేదని.. క్షేత్రస్థాయిలో కిందిస్థాయిలో పార్టీ నేతల



మధ్య విభేదాలు వచ్చిన పట్టించుకోమని సంకేతాలు పంపుతున్నారు మూడు పార్టీల నాయకులు.అయితే ఎట్టి పరిస్థితుల్లో మూడు పార్టీల మధ్య పొత్తు చెదరదని వైసీపీ సన్నిహితులకు అర్థమయింది. తటస్తుల రూపంలో చాలామంది జగన్మోహన్ రెడ్డి సన్నిహితులు బయట ఉన్నారు. వారంతా కూటమి మధ్య విరుగుడు రావాలని బలంగా కోరుకుంటూ వస్తున్నారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో విడిపోమని కూటమి కీలక నేతల నుంచి సంకేతాలు వస్తుండడంతో వారికి మింగుడు పడటం లేదు. మొన్నటి వరకు చంద్రబాబును వ్యతిరేకించి పవన్ కళ్యాణ్ ను అందలం ఎక్కించే విశ్లేషకులు ఉన్నారు. సలహాల రూపంలో పవన్ కళ్యాణ్ కు నూరి పోస్తే ఏదో విధంగా ఆయన బయటకు వస్తాడని భావించారు. కానీ వారి ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కావడం లేదు. ఎంతసేపు దిగువ స్థాయిలో చేస్తున్నా ఆ ప్రభావం కూటమిపై పడడం లేదు. అందుకే జగన్మోహన్ రెడ్డికి వారు నేరుగా హితబోధ చేస్తున్నారు. కూటమి మధ్య విభేదాలపై దృష్టి పెట్టకుండా సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అయినా సరే అది చాలా కష్టమైన పని అని కూడా వారు తేల్చి చెబుతుండడం విశేషం.



# కిలారీ కిం... కర్తవ్యం..

**గుంటూరు, డిసెంబర్9(వెలుతురు):**
కిలారి రోశయ్య జనసేనలో చేరాక కనిపించకుండా పోయారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్యకు 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ పొన్నూరు టిక్కెట్ ఇచ్చారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర పై కిలారి రోశయ్య గెలవడంతో ఉమ్మారెడ్డి లెగసీని అందిపుచ్చుకుంటారని భావించారు. 2024 ఎన్నికల వరకూ కిలారి రోశయ్య వైసీపీలోనే కొనసాగారు. ధూళిపాళ్ల నరేంద్ర కు వ్యతిరేకంగా అనేక విమర్శలు చేశారు. అయితే ఆయన 2014 ఎన్నికల తర్వాత తన రాజకీయ ప్రయాణం వైసీపీలో సాఫీగా సాగే అవకాశం లేదని భావించి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. జనసేన కండువా కప్పుకున్నారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేనలో చేరారు.వ్యక్తిగత కారణాల వల్ల తాను పార్టీని వీడుతున్నట్లు నాడు జగన్ కు రాసిన లేఖలో కిలారు రోశయ్య పేర్కొన్నారు. వైసీపీ వీడి జనసేనలో చేరిన తర్వాత కిలారి రోశయ్య ఎక్కడా కనిపించడం లేదు. ఆయన పొన్నూరుకు వెళ్లినా పెద్దగా పట్టించుకునే వారు లేరు. అలాగే జనసేన స్థానిక నేతలు కూడా కిలారి రోశయ్యను దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదు. అస్సలు పొన్నూరు జనసేన నేతలు కిలారి రోశయ్యను తమ నేతగా కూడా గుర్తించడం లేదు. కేవలం పొన్నూరు మాత్రమే కాదు.. గుంటూరు జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ ఆయనకు జనసేన నేతగా గుర్తింపు ఇంత వరకూ దొరకలేదు. వైసీపీని వీడటానికి ప్రధాన కారణం తన మామ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా ఇవ్వలేదని ఆయన పార్టీనివదిలి వెళ్లారని అప్పట్లో ప్రచారం జరిగింది. జనసేనలో కిలారి రోశయ్య చేరి ఒకటిన్నర సంవత్సరం దాటుతున్నప్పటికీ జనసేనలోనూ ఆయనకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడిగానే ఆయనకు గుర్తింపు ఉంది. జనసేన పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన దూరంగా ఉంటున్నారు. అసలు కిలారి రోశయ్య జనసేనలో ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఎందుకంటే ఎక్కువగా హైదరాబాద్, గుంటూరుకు మాత్రమే కిలారి రోశయ్య పరిమితమయ్యారని తెలిసింది. అయితే అందుతున్న సమాచారం మేరకు ఆయన జనసేనలోనూ అంత సంతృప్తికరంగా లేరని అంటున్నారు. త్వరలోనే ఆయన జనసేనకు కూడా గుడ్ బై చెప్పి తిరిగి వైసీపీలో చేరతారన్న ప్రచారం మాత్రం జోరుగా జరుగుతుంది. కానీ వైసీపీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ ఇంకా లభించకపోవడంతో ప్రస్తుతానికి జనసేన నేతగానే ఆయన పూర్తి స్థాయి విశ్రాంతిలో ఉన్నారని చెబుతున్నారు.


cinema

# మోగ్లీ వాయిదా..... డైరెక్టర్ సందీప్ రాజ్ ఎమోషనల్ పోస్ట్

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 9 :**



కొన్ని రోజుల కిందట వాయిదా పడిన అఖండ-2 సినిమాకు లైన్ క్లియర్ అయినట్లు సమాచారం లేటెస్ట్ అప్డేట్ ప్రకారం డిసెంబర్ 12న అఖండ-2 థియేటర్లలో కానుంది. దీంతో రావాల్సిన "మోగ్లీ" మూవీ వాయిదా పడింది. ఇప్పటికే సినిమా డిసెంబర్ 12న థియేటర్లలో అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ క్రమంలో అఖండ 2 వస్తుండంతో మోగ్లీ వాయిదా వేశారు. దీంతో నేనే దురదృష్టవంతున్ని అంటూ డైరెక్టర్ సందీప్ రాజ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. డైరెక్టర్



Sandeep Raj
@SandeepRaaaj

Maybe Colour Photo and Mowgli deserved another DIRECTOR instead of me. These movies were made by a group of passionate people who can do anything for their profession.
The common points between both films are:
1. Facing bad luck with their release, just when everything seemed to be going well.
2. Me.
Maybe I am the BAD LUCK.
Even I'm starting to feel that way.
My dream of seeing the title "Directed by Sandeep Raj" on the big screen is becoming harder day by day. I think SILVERSCREEN hates me 😊
Mowgli was made with the passion, sweat, and blood of so many dedicated people like Roshan, Saroj garu, Sakshi, Harsha, DOP Maruthi, Bhairava and many more. I truly hope that all good things happen to Mowgli at the very least for their sake.

సందీప్ రాజ్ మాటల్లోనే ' బహుశా కలర్ ఫోటో మరియు మోగ్లీ నాకు బదులుగా మరొక దర్శకుడిని పొందాలి. తమ వృత్తి కోసం చేయగల కొంతమంది ఉత్సాహవంతులైన వ్యక్తులచే నిర్మించబడ్డాయి. ప్రతిదీ బాగానే జరుగుతున్నట్లు అనిపించినప్పుడు వాటి విడుదలలో ఊహించని ఆటంకాలు ఎదురయ్యాయి. నేను బహుశా నేనే దురదృష్టవంతుణ్ణి. నేను కూడా అదే బ్యాడ్ లక్ అనుకుంటూ ప్రారంభించాను. దర్శకత్వం సందీప్ రాజ్ వెండి ధరపై చూడాలని నా కల రోజురోజుకు కష్టతరం అవుతుంది. సిల్వర్ స్క్రీన్ నన్ను ద్వేషిస్తుందని నేను అనుకుంటున్నాను. రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డిఓపి మారుతి ,భైరవ మరియు మరెందరో అంకితభావంతో




ఉన్న చాలామంది వ్యక్తుల అభిరుచి, చమట మరియు రక్తంతో మోగ్లీని నిర్మించారు. కనీసం వారి కోసమే మోగ్లీకి అన్ని మంచి జరగాలని నేను నిజంగా ఆశిస్తున్నాను." అని సందీప్ ఎమోషనల్ పోస్ట్ చేశాడు.

# ఓటిటి లో దుమ్ము లేపుతున్న సైకోథ్రిల్లర్ సినిమా.: స్టీఫెన్

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 9:**

ఈ సినిమా సీరియల్ కిల్లర్ జానర్లో మనం చూసినప్పటికీ మతం అందుకు భిన్నంగా ఉంటుంది ఇంతవరకు కిల్లర్లను పట్టుకునేందుకు పోలీసుల బేటా అనే లైన్ మీదనే వందల సినిమాలు రాగా ఇందులో మాత్రం కిల్లర్ ముందుగానే సరెండర్ రావడం ఆపై నడిచే స్టోరీ ఆధారంగానే సినిమా నడుస్తుంది. ఎక్కడ బోర్ అనే పేరు రాకుండా ప్రతి సీను ఆశ్చర్యపరిచేలా ఉంటుంది. ఇక ఆఖరిలో వచ్చే ట్రస్ట్ అయితే బుర్రలు పాడు కావడం మాత్రం ఖాయం ఆ ట్విస్ట్ ఉండి ప్రేక్షకులకు అదిరిపోయే షాక్ ఇస్తుంది. ఇప్పుడు ఈ సినిమా నెట్ ఫ్లెక్స్ ఓటిటిలో తెలుగు ఇతర భాషల్లోనూ అందుబాటులో ఉంది. మంచి థ్రిల్లర్లో ఇష్టపడే వారు తప్పక చూసి తీరాల్సిన సినిమా ఇది. సినిమాలో ఎక్కడ అసభ్యత అశ్లీల సన్నివేశాలు లేవు కానీ ఒక్కటి రెండు హత్యల సమయంలో రక్తపాతం కాస్త డిస్టర్బ్ చేసే అవకాశముంది.




# సంక్రాంతిలో శర్వానంద్ హ్యాట్రిక్ ప్లాన్





జనవరి 14న సాయంత్రం సరిగ్గా 5 గంటల 49 నిమిషాలకు సినిమా థియేటర్లలో పడబోతోంది. బహుశా ఇది మంచి ముహూర్తం అయి ఉండొచ్చు లేదా ప్రీమియర్స్ ప్లానింగ్ అయి ఉండొచ్చు. సంక్రాంతి పండగ రేసులో స్టార్ హీరోల సినిమాలు ఎన్ని ఉన్నా, శర్వానంద్ సినిమాకు మాత్రం ఒక స్పెషల్ క్రేజ్ ఉంటుంది. ఎందుకంటే ఆయనకు సంక్రాంతి సెంటిమెంట్ చాలా బాగా కలిసొచ్చింది. గతంలో పెద్ద సినిమాల పోటీ మధ్యలో వచ్చి 'శతమానంభవతి', 'ఎక్స్ ప్రెస్ రాజా' రూపంలో రెండు భారీ విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు అదే జోష్ తో, హ్యాట్రిక్ కొట్టేందుకు 'నారీ నారీ నడుమ మురారి' అంటూ మరోసారి పండగ బరిలో దిగుతున్నారు. లేటెస్ట్ గా ఈ సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సాధారణంగా తేదీ మాత్రమే చెబుతారు, కానీ ఇక్కడ వెరైటీగా సినిమా మొదలయ్యే టైమ్ ను కూడా పోస్టర్ లో వేయడం విశేషం. జనవరి 14న సాయంత్రం సరిగ్గా 5 గంటల 49 నిమిషాలకు సినిమా థియేటర్లలో పడబోతోంది. బహుశా ఇది మంచి ముహూర్తం అయి ఉండొచ్చు లేదా ప్రీమియర్స్ ప్లానింగ్ అయి ఉండొచ్చు. ఇంత పర్ఫెక్ట్ గా టైమ్ చెప్పారంటే మేకర్స్ ప్లానింగ్ ఎంత గట్టిగా ఉందో అర్థమవుతోంది. ఇక రిలీజ్ చేసిన పోస్టర్ చాలా కలర్ ఫుల్ గా, పండగ వాతావరణాన్ని తలపిస్తోంది. హీరో శర్వానంద్ మెడలో దండలు వేసుకుని, చేతిలో రిలీజ్ డేట్ బోర్డు పట్టుకుని చాలా కన్ఫ్యూజన్ లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. ఆయనకు అటు ఇటు హీరోయిన్లు సంయుక్త, సాక్షి వైద్య నిలబడి ఉన్నారు. వారి ఎక్స్ ప్రెషన్స్ చూస్తుంటే హీరో పరిస్థితి ఇబ్బందుల్లో ఉందని, ఇదొక ట్రయాంగిల్ లవ్ స్టోరీ లేదా ఫ్యామిలీ డ్రామా అని హింట్ ఇస్తున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెరగడానికి ప్రధాన కారణం దర్శకుడు రామ్ అబ్బరాజు. 'సామజవరగమన' లాంటి క్లీన్ అండ్ హిలేరియస్ బ్లాక్ బస్టర్ తర్వాత ఆయన తీస్తున్న సినిమా కావడంతో, ఇందులో కూడా కామెడీ డోస్ గట్టిగానే ఉంటుందని ఆడియెన్స్ ఫిక్స్ అయ్యారు. రామ్ బ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం పక్కా యూత్ ఫుల్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉండబోతోందని టాక్. సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు క్యూ కడతారు. సరిగ్గా వాళ్ళను టార్గెట్ చేస్తూ ఈ సినిమాను సిద్ధం చేశారు. పోటీలో ఇతర సినిమాలు ఉన్నప్పటికీ, తమ కంటెంట్ మీద, దర్శకుడి సక్సెస్ ట్రాక్ మీద నిర్మాతలకు పూర్తి నమ్మకం ఉంది. అందుకే ఎక్కడా తగ్గకుండా ప్రమోషన్స్ ప్లాన్ చేస్తున్నారు. ఏదేమైనా జనవరి 14న శర్వానంద్ మరోసారి తన లక్ ను పరీక్షించుకోబోతున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ టీమ్, రాబోయే రోజుల్లో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనుంది. మరి ఈ 'మురారి' పండక్కి ఎంత సందడి చేస్తాడో, మూడో హిట్టు కొట్టి రికార్డు సృష్టిస్తాడో చూడాలి.

## పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ .

హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీ రోల్ పోషిస్తోంది. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా ప్రోమోను లాంచ్ చేశారు. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటను భాస్కర బట్ల రాయగా.. విశాల్ దడ్‌లానీ పాడాడు. పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ అవతార్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు ప్రోమో చెప్పేస్తుంది. రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం అంటూ పవన్ కల్యాణ్ వేసే స్టైలిష్ స్టెప్పులు స్టేజ్ షేక్ అవడం గ్యారంటీ అని ప్రోమో చెబుతోంది. ఇక తమ అభిమాన హీరో మ్యానరిజాన్ని చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతూనే.. పూర్తి సాంగ్ కోసం ఎదురుచూస్తున్నారు. భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న 2026కు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# దుబాయ్ సేటుతో ప్రేమలో తెలుగు హీరోయిన్.. త్వరలోనే పెళ్లి..





దుబాయ్ యూట్యూబర్ తో ప్రేమలో తెలుగు హీరోయిన్.. ఇప్పుడు సినీ వర్గాల్లో ఇదే హాట్ టాపిక్ గా మారింది. దుబాయ్ యూట్యూబర్ తో ప్రేమలో తెలుగు హీరోయిన్.. ఇప్పుడు సినీ వర్గాల్లో ఇదే హాట్ టాపిక్ గా మారింది. త్వరలోనే వారిద్దరూ పెళ్లి కూడా చేసుకోబోతున్నారని వార్తలు వస్తున్నాయి. పలు ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మరి ఆ హీరోయిన్ ఎవరు? ఎవరితో రిలేషన్ లో ఉంది? ఓ సారి తెలుసుకుందాం. ఆమె ఎవరో కాదు.. సునయన.. ఆ పేరు వింటే వెంటనే బిగ్ బాస్ ఫేమ్ దీప్తి సునయన గుర్తొచ్చింది కదా.. కానీ ఆమె కాదు.. మరొక బ్యూటీ. మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో స్థిరపడిన తెలుగు కుటుంబానికి చెందిన సునయన ఎల్లా.. చదువు తర్వాత హైదరాబాద్ షిఫ్ట్ అయ్యారు. సినిమాలపై మక్కువతో అవకాశాల కోసం ట్రై చేశారు. 2005లో కుమార్ %జం% కుమార్ అనే మూవీతో టాలీవుడ్ లోకి డెబ్యూ ఇచ్చిన సునయన.. ఆ తర్వాత టెన్త్ క్లాస్, సంథింగ్ స్పెషల్, పగలే వెన్నెల వంటి పలు సినిమాల్లో యాక్ట్ చేశారు. కానీ అనుకున్న స్థాయిలో హిట్స్ తో పాటు క్రేజ్ ను సంపాదించుకోలేకపోయారు. దీంతో సౌత్ లో మిగతా భాషల్లోకి ఎంట్రీ ఇచ్చిన వరుస సినిమాలు చేశారు. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు సంపాదించుకున్న సునయన.. మళ్లీ తెలుగులోకి వచ్చారు. రీసెంట్ గా కుబేర మూవీలో కింగ్ నాగార్జున భార్యగా నటించారు. హోమ్లీ లుక్ లో కనిపించి.. సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఇప్పుడు ఆమె పర్సనల్ లైఫ్ కు సంబంధించి సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. దుబాయ్ కు చెందిన యూట్యూబర్, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ ఖలీద్ అల్ అమేరీ తో ఆమె రిలేషన్ షిప్ లో ఉన్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇద్దరికీ సీక్రెట్ గా ఎంగేజ్మెంట్ జరిగిందని గాసిప్స్ వినిపించాయి. చేతికి ఉంగరంతో ఉన్న ఫోటోలు ఆ మధ్య నెట్టింట వైరల్ కావడంతో ఆ వార్తలకు బలం చేకూర్చినట్లైంది. అయితే ఇప్పుడు త్వరలోనే సునయన పెళ్లి పీటలెక్కనుందని టాక్ వినిపిస్తోంది. రెండ్రోజుల క్రితం ఖలీద్ తన బర్త్ డేను సునయనతో కలిసి జరుపుకున్నారు. హోటల్ లో సునయన చేతిలో చేయి వేసి పట్టుకున్న పిక్ ను పోస్ట్ చేశారు. అంతే కాదు.. థాంక్స్ ఫర్ ది బ్యూటిఫుల్ బర్త్ డే అంటూ క్యాప్షన్ గా ఖలీద్ ఇవ్వడం గమనార్హం. సునయన కూడా తన ఇన్ స్టాగ్రామ్ లో ఖలీద్ బర్త్ డే కేక్ ను కట్ చేసిన పిక్ ను షేర్ చేశారు. దీంతో వారిద్దరి రిలేషన్ నిజమేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గతేడాది ఎంగేజ్మెంట్ జరిగిన విషయం కూడా నిజమేలా ఉందని చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఖలీద్ కు సాల్మా అనే మహిళతో వివాహం జరిగి విడాకులు అయినట్లు తెలుస్తోంది.

# రూటు మార్చిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా.

ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. తమన్నా భాటియా. ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. అయితే గత కొన్నాళ్లుగా తమన్నా బాలీవుడ్ లో బాగా బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బిగ్ బడ్జెట్ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ అలరిస్తున్నారు తమన్నా. బాలీవుడ్ బయోపిక్ లో తమన్నా గత కొన్నాళు ్లగా తమన్నాను ఎక్కువగా ఐటెం సాంగ్స్ లోనే ఆడియన్స్ చూస్తూ వచ్చారు.




అలాంటి తమన్నా ఇప్పుడు తన రూట్ ను మార్చి ఓ బాలీవుడ్ బయోపిక్ లో కీలక పాత్ర చేస్తున్నారు. లెజండరీ డైరెక్టర్ వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్ లో ఓ సినిమా తెరకెక్కుతుండగా అందులో శాంతారామ్ రెండో భార్య, ఒకప్పటి నటి అయిన జయశ్రీ గడ్కర్ పాత్రలో తమన్నా కనిపించనున్నారు. వింటేజ్ వైబ్ ను తీసుకొచ్చిన మిల్కీ బ్యూటీ రీసెంట్ గా మేకర్స్ ఆ సినిమా నుంచి తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా, అందులో తమన్నా వింటేజ్ సెటప్ లో చీర కట్టులో ఎంతో అందంగా మెరిశారు. ఇంకా చెప్పాలంటే తమన్నా ఆ పోస్టర్ లో ఒక వింటేజ్ నటి యొక్క వైబ్ ను తీసుకొచ్చారు. కెరీర్లో ఇప్పటివరకు ఎక్కువగా గ్లామరస్ రోల్స్ చేసిన తమన్నా రీసెంట్ గా ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ వచ్చి, ఇప్పుడు సడెన్ గా ఓ బయోపిక్ లో కీలక పాత్ర కు ఎంపికవడం విశేషమనే చెప్పాలి. మరి రెగ్యులర్ గా తమన్నాను గ్లామరస్ లుక్స్ లో చూడటం అలవాటు చేసుకున్న ఆడియన్స్ ను తమన్నా ఈ సినిమాతో ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. అయితే నటిగా తమన్నా ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. తన వద్దకు వచ్చిన పాత్రకు 100% న్యాయం చేసే తమన్నా మరి ఈ బయోపిక్ తో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. అభిజీత్ శిరీష్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు



**న్యూఢిల్లీ,డిసెంబర్9( వెలుతురు):**

సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర?యం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం.

# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..

**న్యూఢిల్లీ,డిసెంబర్9( వెలుతురు):**

వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.



**న్యూఢిల్లీ,డిసెంబర్9( వెలుతురు):**

రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# సిద్ధరామయ్య పూర్తికాలం సీఎం..!!

## - యతీంద్ర వ్యాఖ్యలపై వివాదాస్పద వ్యాఖ్యలు



**బెంగుళూరు,డిసెంబర్9( వెలుతురు):**

కరాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర చేసిన వ్యాఖ్యలు, వాటిపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించిన తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... ముఖ్యమంత్రి మార్పు ఉండదని, సిద్ధరామయ్య పూర్తికాలం పదవిలో కొనసాగుతారని, డీకే శివకుమార్ డిమాండ్‌ను అధిషా'నం తోసిపుచ్చిందని యతీంద్ర సోమవారం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఈ రోజు బెంగళూరులో మీడియా ప్రశ్నించగా.. డీకే శివకుమార్ కేవలం "చాలా సంతోషం. అంతా మంచే జరగాలి, రాష్ట్రానికి మంచి జరగాలి" అని క్లుప్తంగా బదులిచ్చారు. ఆ తర్వాత, శీతాకాల సమావేశాల కోసం బెళగావి విమానాశ్రయానికి చేరుకున్న డీకే శివకుమార్‌కు మద్దతుదారులు "డీకే నెక్స్ట్ సీఎం" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు డీకే సన్నిహితురాలైన మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్ సోదరుడు, ఎమ్మెల్సీ చన్నరాజ్ హట్టిహోళి.. తన సోషల్ మీడియా ఖాతాలో డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రి అని సంబోధిస్తూ పోస్ట్ చేయడం కలకలం రేపింది. యతీంద్ర వ్యాఖ్యలు అనవసరమని చన్నరాజ్ అభిప్రాయపడ్డారు. సీఎం పదవిపై అధిషా'నం సరైన సమయంలో నిర?యం తీసుకుంటుందని చెప్పినప్పుడు, అంతవరకూ వేచి చూడాలని సూచించారు. ఈ పరిణామాలపై రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి స్పందిస్తూ, పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని, అధిషా'నం నిర?యమే అంతిమమని స్పష్టం చేశారు. అయితే, నేతలు బహిరంగ ప్రకటనలు చేసేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని హితవు పలికారు. మొత్తం మీద నేతలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. సీఎం కుర్చీ చుట్టూ ఇరు వర్గాల మద్దతుదారుల వ్యాఖ్యలు, నినాదాలు కరా?టక కాంగ్రెస్‌లో అంతర్గత పోరును మరోసారి బహిర్గతం చేశాయి.

# కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

## - మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**

మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

## - అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు

**హైదరాబాద్,డిసెంబర్9( వెలుతురు):**

మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

# విజయ్ సభ వద్ద కలకలం..

## - తుపాకీతో సభకు వచ్చిన వ్యక్తి

**పుదుచ్చేరి,డిసెంబర్9( వెలుతురు):**

పుదుచ్చేరిలో నటుడు విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా పొరుగున ఉన్న తమిళనాడు నుంచి ప్రజలు రావద్దని పోలీసులు ముందే సూచించారు. సభా ప్రాంగణంలోకి పిల్లలు, గర్భిణులు, వృద్ధులకు ప్రవేశం నిరాకరించారు. పార్టీ జారీ చేసిన ప్రత్యేక క్యూఆర్ కోడ్ పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించారు. తాగునీరు, అంబులెన్సులు, ప్రథమ చికిత్స బృందాలను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు విజయ్ రోడ్ షోకు అనుమతి నిరాకరించిన పోలీసులు, కేవలం సభకు మాత్రమే కఠిన షరతులతో కూడిన అనుమతినిచ్చారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com